

నేటి దినపత్రిక

# సూర్య

గురువారం
25 జనవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల






7 లో...

# జగనన్న పంపాడు.. ఆదరించండి

## కనిగిరిలో అత్యధిక మెజార్టీతో గెలిచి జగనన్నకు గిఫ్ట్‌గా ఇద్దాం

సీటు ఇప్పించిన వాసన్నకు రుణపడి ఉంటా

తొలిసారిగా కనిగిరి వచ్చిన ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్‌కు ఘన స్వాగతం

భారీ ర్యాలీ, హారతులు పట్టిన మహిళలు, దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు



# రెండో టన్నెల్‌పై ప్రజలను మభ్యపెట్టవద్దు

## చిత్తశుద్ధి ఉంటే వెలుగొండ ప్రాజెక్టు పూర్తయిన పనులను అఖిలపక్షం నేతలకు చేపాలి

## ప్రజలను మభ్యపెడుతున్న వైకాపా ప్రభుత్వం: కందుల, ముత్తుముల, గూడూరి

మార్కాపురం, మేజర్‌న్యూస్: వెలుగొండ ప్రాజెక్టు రెండో టెన్నల్ పూర్తి చేశామని అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టొద్దని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, ఎర్రగొండ పాలెం టిడిపి ఇన్‌ఛార్జి ఎరిక్షన్ బాబులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వైసిపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే

మిగతా 3లో

# ఇచ్చేది గోరంత.. దోచేది కొండంత

## మహిళల మాంగల్యాలు తెంచిన జగన్‌రెడ్డి

## టిడిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: మహిళల మాంగల్యాలు తెంచిన జగన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో మహిళలే బుద్ధి చెబుతారని టిడిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ హెచ్చరించారు. బుధవారం పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వ తీరును ఎండగట్టారు. డ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకుమ ద్వారా చందన్న పాలనలో కోటి మంది మహిళలు ఒక్కొక్కరు సమానంగా రూ. 20 వేలు లబ్ది పొందారు. జగన్ రెడి పాలనలో ఒక్కొక్క మహిళ పొందిన లబ్ది రూ 15 వేలకు తగిపోయింది. ఈ రకంగా 50 లక్షల మంది డ్వాక్రా మహిళలకు జగన్ రెడ్డి టోకరా వేశారు. నేడు రాష్ట్రంలో కోటీ 14 లక్షల మంది డ్వాక్రా మహిళ లుంటే 79 లక్షలకే కుదించారు. ఈ రకంగా 35 లక్షలమందికి



మొండిచేయి చూపారు. మద్యం రేట్లు మూడు రెట్లు పెంచి రూ. 2 లక్షల విలువ గల నాసిరకం మద్యం అమ్మారు. భార్యా బిడ్డలు తినాల్సిన మందుబాబుల కష్టార్జితాన్ని మద్యం ద్వారా జగన్‌రెడ్డి దోచుకుతింటున్నాడు. నాశిరకం మద్యంతో 35 లక్షల మంది ఆరోగ్యాలు నాశనం చేశాడు. అందులో 30 వేల మంది

మిగతా 3లో

# బాధితులకు సత్వర న్యాయం జరగాలి

## పోలీస్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలి

## జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్ట స్ఫూర్తి దెబ్బతినకుండా బాధితులకు సత్వర న్యాయం జరిగేలా మరింత దృష్టి పెట్టాలని పోలీసులు, రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన అధ్యక్షతన జిల్లా ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం ప్రకాశం భవనంలో జరిగింది. జిల్లా ఎస్.పి మలికా గర్గ్‌తో కలిసి ఈ చట్టం క్రింద నమోదైన కేసుల స్థితిగతులపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తిగత ప్రయోజనాలను ఆశిస్తూ ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై కేసులు నమోదు, దర్యాప్తు విషయంలో అవగాహనతో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ఈ కేసులలో నిజమైన బాధితులకు న్యాయం జరగడంలో ఎలాంటి లోపం, జాప్యం లేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బాధితులకు ఇచ్చే పరిహారాన్ని పంపిణీ చేసే సమయంలోనే వారి పిల్లలకు కూడా లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. భూ సంబంధిత వివాదాల కారణంగా నమోదయ్యే ఎస్.సి., ఎస్.టి. అట్రాసిటీ కేసులలో బాధితులకు చట్ట ప్రకారం ఆర్థిక ప్రయోజనం దక్కడంతోపాటు భూమి కూడా నిజమైన హక్కుదారు లకే చెందేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు సమన్వయం తో సమిష్టిగా పని చేయాలని ఆదేశించారు. దళితుల భూములను అగ్రవర్ణాల వారు కబ్జా చేస్తున్నారని, కురిచేడులో దళితులకు శ్మశానం లేక కాలువ కట్టపై పూడ్చి పెడుతు న్నారని సభ్యులు ప్రస్తావించగా, వీటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్.సి., ఎస్.టి. సమస్యలపై డివిజన్ స్థాయిలో నెలకొకసారి పోలీసులు, రెవెన్యూ అధికారులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాలని చెప్పారు.





### దర్యాప్తు వేగవంతం: ఎస్పీ

ఎస్పీ మలిక గర్గ్ మాట్లాడుతూ 2022, 2023లో

మిగతా 3లో



# నేటి నుంచి బూచేపల్లి ఎన్నికల శంఖారావం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గురువారం ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. రాజంపల్లిలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పిస్తారు. రాజంపల్లి నుంచి పులిపాడు వరకు ర్యాలీ నిర్వహిస్తారని బూచేపల్లి వ్యక్తి గత కార్యదర్శి నరేంద్ర తెలిపారు. అనంతరం ముండ్లమూరు మండలంలోని పులిపాడులో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు.

# గణతంత్ర దినోత్సవ కవాతు బాగుండాలి: జిల్లా ఎస్పీ





బాపట్ల, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవం నాడు నిర్వహించనున్న పోలీస్ కవాతు రిహార్సల్స్ ను తిలకించిన బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్. కవాతు రిహార్సల్స్ అద్భుతంగా నిర్వహించారని, జనవరి 26న గణతంత్ర దినోత్సవం నాడు నిర్వహిం చనున్న కవాతు మరింత అద్భుతంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ కవాతు నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. జనవరి 24న బుధవారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు గణతంత్ర దినోత్సవ వేడుకల కొరకు ఏ.ఆర్ డిఎస్పీ ఎమ్.డి.హెచ్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్ కవాతు రిహార్సల్స్ కు జిల్లా ఎస్పీ అతిధిగా విచ్చేసి తిలకించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిలు, పాఠశాల విద్యార్థులు హాజరవుతున్న నేపథ్యంలో పటిష్ట భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, కవాతు అనంతరం నిర్వహించే శకట ప్రదర్శనలో శకటానికి శకటానికి మధ్య సమాన దూరం ఉండేవిధంగా చూసుకోవాలని, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయంగా వ్యవహరిస్తూ జనవరి 26న జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ పి.మహేష్ , ఏ.ఆర్-డి.ఎస్.పి ఏం.డి.హెచ్ ప్రేమ్ కుమార్, బాపట్ల డి.ఎస్.పి టి.వెంకటేశులు, ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్.ఐ ఎల్.మన్మథ రావు, వెల్ఫేర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్ నాయక్, హెూంగార్డు ఆర్.ఐ ఎల్.గోపీనాథ్ ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్.సీ.సీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాపట్ల బ్రాంచ్ ఏజెంట్ వృత్తి పరిరక్షణ దినోత్సవం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల బ్రాంచ్ ఎల్ ఐ ఎ ఎఫ్ ఐ 1964 ప్రెసిడెంట్ జయం వరబాబు అధ్యక్షతన ఏజెంట్ వృత్తి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బాపట్ల బ్రాంచ్ నందు ఎల్ఐసి ఏజెంట్ మిత్రులు కలసి ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు మచిలీపట్నం డివిజన్ వైస్ ప్రెసిడెంట్ బి సాంబయ్య మాట్లాడుతూ ఏజెంట్స్ వృత్తి అభివృద్ధి కొరకు ఎల్ఐసి యూనియన్ నాయకులు పోరాడి ఎల్ఐసి ఏజెంట్ కొరకు అనేక బెనిఫిట్స్ ను సాధించడం జరిగిందని ప్రతి ఏజెంట్ మిత్రుడు భారత దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి జీవిత బీమాను అందించడంలో ముందుండాలని మరియు దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని మిత్రులందరూ కలసి ఉంటే ఏ సమస్యనైనా సాధించవచ్చని కలిసుంటే కలదు సుఖము అనే సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని తెలియజే శారు ఈ కార్యక్రమంలో బాపట్ల బ్రాంచ్ సెక్రటరీ ఎన్. జయకృష్ణ, ట్రెజరర్ గౌరీ శంకర్, మచిలీ పట్నం డివిజన్ జాయింట్ సెక్రటరీ వి.రాజేష్, ఐ.శ్రీను, రామకృష్ణ, నాగేశ్వరరావు, ఎస్. శ్రీను, సమయమంత్రి వాణిశ్రీ, వీరాస్వామి మరియు ఏజెంట్ మిత్రులు పాల్గొన్నారు.

## మృతి చెందిన జ్యోతి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: పోతంశెట్టి శ్రీనివాసరావు భార్య పోతంశెట్టి జ్యోతి అనారోగ్య కారణంగా మృతి చెందారు. బుధవారం రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ చెరుకుపల్లి భవానిపురంలో ఆమె పార్దేవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను విమర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి తెలుగుదేశం- జనసేన పార్టీలు మీ కుటుంబానికి అండగా ఉంటాయని ఆయన భరోసా ఇచ్చారు.సానుభూతి తెలిపిన వారిలో టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు ,మొహ మాటం రాధాకృష్ణమూర్తి, పూషడపు కుమార్ స్వామి, వీరంకి వెంకట శివ, పేరం శంకర్ బాబు,ఏనుగుల కోటేశ్వరావు, జజ్జరా శివయ్య , నరాల శెట్టి వెంకటేశ్వ రావు ,తలాడి శేషయ్య ,కాటూరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఎమ్మెల్యేకి స్వాగతం పలికిన బాపట్ల జిల్లా సిపిఐ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా సంగుపాలెం పంచాయతీ, కోడూరు పంచాయతీ లో వారి గ్రామం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేగా గెలిచి విభజన అనంతరం తెలంగాణ రాష్ట్రం నుండి రెండోసారి శాసనసభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా గ్రామ పెద్దలు కులాలకు, మతాలకు, పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా ఒక్కటై సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వాగతం పలికి పూలదండలతో, శాలవాలతో, పుష్పగుచ్చాలతో, సన్మానించిన సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ,సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు జెల్డి భాగ్య శ్రీధర్, సిపిఐ బాపట్ల నియోజకవర్గ కార్యదర్శి దుండి కనకారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు రాజారెడ్డి దోమ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: స్థానిక గ్రామ పంచాయతీ వైసిపి పార్టీకి చెందిన ఆరో వార్డు నెంబర్ అరవ శ్రీనివాసరావు (వాసు)ను బుధవారం చెరుకుపల్లిలో రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ తెలుగుదేశం పార్టీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా ఆరంబాక పంచాయతీ పరిధిలోని యేమినేని వారి పాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు దాసరి సుబ్బారావును పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలనలో ప్రజలు నాయకులు విసుకు చెంది తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. రానున్న రోజుల్లో వైసీపీ నుండి మరిన్ని చేరికలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గ పొలిటికల్ మేనేజర్ పుషడపు కుమారస్వామి, తాత ఏడుకొండలు, కేసాని రామకృష్ణ,నాగుల నరేంద్ర, ఈవురి కృష్ణారావు, దాసరి రమణ మాస్టర్, కోటయ్య స్వామి, రావూరి అప్పయ్య, ఏనుగు కోటేశ్వరరావు, నాగుల పున్నారావు పేరం శంకర్ బాబు వీరంకి వెంకట శివ కాటూరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## లేగ దూడల పోషణలో జాగ్రత్తలు పాటించాలి





కర్లపాలెం, మేజర్‌న్యూస్: లేగ దూడల పోషణలో రైతులు పలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా పశు సంవర్ధకశా ఖాధికారి ఎం.హనుమంతరావు అన్నారు. కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లేగ దూడల పెంపకం,పోషణ ,దూడలలో మరణాలు తగ్గించ డానికి పశు పోషకులకు పలు సూచనలు చేశారు. అనం తరం నిర్వహించిన లేగ దూడల ప్రదర్శనలో మేలు జాతి దూడలకు గుర్తించి మొదటి ,ద్వితీయ ,తృతీయ బహు మతులను అందజేశారు. ప్రదర్శనలో పాల్గొన్న రైతులందరికీ కన్సొలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాదెండ్ల బానుప్రకాష్ ,బాపట్ల డివిజన్ పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు వై.కేదారేశ్వర్, అసిస్టెంట్ డైరెక్టర్ టి.శంకరరావు, స్థానిక పశువైద్యాధికారిణి డాక్టర్ ఎం.రేచల్ దివ్య ,ఎం.మహేష్ ,డాక్టర్ కాటూరి తిరుమల తేజ ,డాక్టర్ వనజాలక్ష్మి ,సిబ్బంది రాజేష్ ,పాండురంగారావు, శ్రీనివాసాచార్యులు, రెహనుతున్నిసా ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అ భా వి ప అధ్వర్యంలో బాపట్ల లో తిరంగా ర్యాలీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ పుర వీధుల్లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ బాపట్ల శాఖ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి సూళ్ళూరు యచంద్ర, ఆర్ ఎస్ ఎస్ నగర కార్యదర్శి ఉపేంద్ర గుప్త జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో 1000 మంది విద్యార్థులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సూళ్ళూరు యచంద్ర మాట్లాడుతూ 75 సంవత్సరాలుగా దేశంలో అనేక విద్యార్థుల గుండెల్లో జాతీయ భావాలను నింపుతూ క్షణం క్షణం మా కణం కణం భరతమాతకే సమర్పణం అంటూ ఏబీవీపీ సమాజ శ్రేయస్ కోసం పనిచేస్తుందని అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం కొరకే కాకుండా విద్యార్థుల్లో చైతన్యం కోసం కూడా ఏబీవీపీ నిరంతరం పనిచేస్తుందని, భారతదేశ స్వతంత్రం కోసం అనేకమంది స్వతంత్ర సమర యోధులు ప్రాణాలర్పించారని వారు కన్నా కలలన్నిటిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని వాటిని నెరవేర్చటకు కృషి చేయాలని, ఏబీవీపీ సాధిస్తున్న ప్రతి విజయం ఈ దేశం కోసం నిరంతరం సరిహద్దుల్లో గస్తీ కాస్తూ ప్రాణాలు సైతం అర్పిస్తున్నటువంటి ప్రతి సైనికుడికి అంకితం చేస్తుందని, ఇటువంటి అనేక కార్యక్రమానికి సమాజంలో ఉన్నటువంటి వ్యక్తులు కూడా పాల్గొనేందుకు సిద్ధపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మురళి, కోట్ర వెంకట రామకృష్ణ, కార్తికేయ, ఈశ్వర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు లేకుండా స్థలాలు ఇవ్వండి



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చే నివేశన స్థలాల విషయంలో అక్రిడిటేషన్ కార్డు కలిగి ఉండటంతో పాటు,సంస్థ అందజేసిన గుర్తింపు కార్డు ఉన్న జర్నలిస్టులకు ఎటువంటి నిబంధనలు లేకుండా నీవేశన స్థలాలు మంజూరు చేయాలని బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీదర్ కు వినతి పత్రం అందజేసిన జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు.

## ప్రారంభమైన శ్రీరామ నామస్మరణ కోటి మహెూత్సవాలు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ పరిధిలోని అద్దేపల్లి రామనామ క్షేత్రం నందు బుధవారం 73వ శ్రీరామ నామ స్మరణ కోటి మహెూత్సవాలు భక్తిశ్ర ద్ధలతో ప్రారంభమయ్యాయి. శ్రీరామ నామ స్మరణ ఆధ్యాత్మిక సంఘం అధ్య క్షులు కొన్నిపాటి భాస్కరరావు, రామా లయంలో పతాకానికి ప్రత్యేక పూజలు నిర్వహించి రామనామ క్షేత్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భాస్కరరావు మాటాడుతూ శ్రీరామ రామ సప్తాక్షరి నామ పతాకావిష్కరణతో ఉత్సవాలకు శ్రీకారం జరిగిందన్నారు.గురువారం నుండి ఆదివారం వరకు నిత్యం, ఉదయం నాలుగు గంటల నుండి ఉత్సవాలు ప్రా రంభమవుతాయని ఆయన తెలి పారు. పతావిష్కరణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి కాగిత దుర్గాప్ర సాదు, సహాయ కార్యదర్శి కాగిత మారుతి కుమార్,డైరెక్టర్లు తిరువీదుల దేవాజీ, వేల్పూరి శ్రీనివాసరావు,కొన్నిపాటి సత్యనారాయణ,వంగర నాగేశ్వరరావు సిద్ధాంతి,పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెండో టన్నెల్‌పై ప్రజలను మభ్యపెట్టవద్దు

**మొదటి పేజీ తరువాయి** నిజంగా వెలుగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసినట్లయితే టన్నెల్ పనుల వద్దకు అఖిలపక్షం నాయకులను తీసుకెళ్లి చూపాలన్నారు. మొదటి టన్నెల్ పనులు పూర్తయిన వెంటనే నీరు ఎందుకు విడుదల చేయలేకపోయారని ప్రశ్నించారు. కేవలం ఐదు మీటర్ల వ్యాసార్థంతో రెండో టన్నెల్ పనులను చేసి ప్రజలను మభ్యపెడుతు న్నారన్నారు. ముంపు గ్రామాల నిర్వాసితులకు కాలనీలో ఏర్పాటు, ప్యాకేజీలు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారన్నారు.

**అసంపూర్తి పనులతో ఎలా ప్రారంభిస్తారు: అశోక్‌రెడ్డి**

విలేకరుల సమావేశంలో ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు పనులు అసంపూర్తిగా పెట్టుకొని ఎలా ప్రారంభించాలని అనుకుంటున్నారన్నారు. ప్రాజెక్టు రెండవ టెన్నల్ 9.2 మీటర్ల వ్యాసార్థంతో పనులు చేయాల్సి ఉండగా కేవలం ఐదు మీటర్ల వ్యాసార్థంతో పనులను చేసి పూర్తయినట్లుగా అసత్య ప్రచారాలు చేయడం దుర్మార్గమన్నారు. ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్సన్ బాబు మాట్లాడుతూ టిడిపి ఎమ్మెల్యేలు జల శక్తి శాఖ కేంద్ర మంత్రి వద్దకు వెళ్లి కలిసి గెజిట్ లో వెలుగొండ ప్రాజెక్టు చేర్పించాలని కోరడం వలన గెజిట్‌లో ఉందని తెలిపారు. ప్రాజెక్టు కాలువలు అసంపూర్తిగా ఉండడం వలన టన్నెల్ పరిసర ప్రాంత గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని అలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

**పశ్చిమ ప్రాంతంపై వైసీపీ నాయకుల వివక్షత**

పశ్చిమ ప్రాంత ప్రజలపై వైసిపి నాయకులు వివక్షత చూపుతున్నారని వెలుగొండ ప్రాజెక్టుపై ఆసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు. 2021లో మొదటి టన్నెల్ పనులు పూర్తయిన వెంటనే నీటిని ఎందుకు విడుదల చేయలేకపోయారని అన్నారు. ప్రాజెక్టు కాలువలను పరిశీలించామని ఎక్కడ చూసినా పిచ్చి చెట్లతో అసంపూర్తిగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంత ప్రజలను మంత్రి సురేష్, సీఎం జగన్మోహన్ రెడ్డిలు మభ్యపెడుతూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరగాలి

**మొదటి పేజీ తరువాయి** ఈ చట్టం కింద 265 కేసులను పోలీసులు నమోదు చేశారని చెప్పారు. వీటిలో 108 కేసులను పరిష్కరించామని తెలిపారు. మిగతా కేసులలో కూడా దర్యాప్తును వేగవంతం చేశామన్నారు. కాగా కోర్టులో కూడా దోషులకు శిక్ష పడేలా చూడాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్కు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.పి. నాగేశ్వరరావు, డి.ఆర్.ఓ ఆర్.శ్రీలత, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, కనిగిరి, ఒంగోలు ఆర్.డి.ఓ.లు జాన్ ఇర్విన్, విశ్వేశ్వరరావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, డి.ఈ.ఓ. సుబ్బారావు, ఏ.పి.ఎస్.డబ్ల్యు.ఆర్.ఈ.ఐ. జిల్లా కోఆర్డినేటర్ జయ, పోలీసు డి.ఎస్.పి.లు నారాయణ స్వామి రెడ్డి (ఒంగోలు), అశోక్ వర్ధన్ (దర్శి), వీరరాఘవరెడ్డి (మార్కాపురం), వి.శ్రీనివాసరావు (ట్రాఫిక్ డి.ఎస్.పి.), కమిటీ సభ్యులు పి.లక్ష్మయ్య, జయరావు, బి.రమణమ్మ, పి.నాగరాజు, పలువురు తహశీల్దార్లు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భవన్‌లో షేక్ కపిల్ భాషా జన్మదిన వేడుకలు

### పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు అసెంబ్లీ కార్యాలయం (ఎన్టీఆర్ భవన్)లో రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షైక్ కపిల్ బాషా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ హాజరై కేక్ కట్ చేయించారు. అనంతరం కపిల్ భాషాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇచ్చేది గోరంత.. దోచేది కొండంత

**మొదటి పేజీ తరువాయి** అకాల మృత్యువాత పడ్డారు. నాశిరకం మద్యం ద్వారా మహిళల మాంగల్యాలు మంటగలుపుతున్నాడు జగన్ పిన్నమ్మ తాళి తెంచిన నవరహంతకుల్ని రక్షిస్తున్న జగన్ రెడి మహిళా ద్రోహి కాదా? చెల్లికి ఆస్తిలో భాగం ఇవ్వని జగన్ రెడ్డి మహిళా ద్రోహి అన్నారు. కొనితినే ప్రతి వస్తువుపై ధరలు పెంచి ఒక్కో కుటుంబంపై 57 నెలల పాలనలో రూ. 3లక్షల భారం మోపారు. జగన్ ఇచ్చేది గోరంత-దోచేది కొండంతన్నారు. చందన్న పాలనలో సున్నా వడ్డీరూ5 లక్షలకు వర్తింపజేస్తే, దాన్ని జగన్ రెడి రూ. 3 లక్షలకు కోత కోసి మోసం చేశాడు. పెళ్లి కానుకల రద్దు వల్ల కఠిన నిబంధనల వల్ల పేదింటి ఆడపిల్లలకు తీరని నష్టం చేశారు. అంగన్వాడీల జీతాలు చందదన్న రూ. 6,300 పెంచగా జగన్ పెంచింది కేవలం రూ 1000 మాత్రమే. మరోవైపు 2014 ఏప్రిల్ 1 నాటికి డ్వాక్రా సంఘాల ఎన్.పి.ఏలు 10.33 శాతం (ఎస్ఎల్‌బిసీ-182) ఉండగా 2019 ఏప్రిల్ 1 నాటికి 1.56 శాతానికి తగ్గించిన ఘనత చంద్రబాబుది(ఎస్ఎల్‌బిసీ-206). కానీ జగన్‌రెడ్డి 18 శాతం అంటూ నిస్సిగ్గుగా రోత రాతలు రాయిస్తోంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎన్‌సీఆర్‌బి ప్రకారం ఒక్క 2022లోనే మహిళలపై 25,503 నేరాలు జరిగాయి. 601 అత్యాచారాలు, 180 అత్యాచార యత్నం ఘటనలు వెలుగుచూశాయి. జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4 శాతం కాగా, ఏపీలో మాత్రం 96.2 శాతం నమోదు కావడం మహిళా భద్రతలో జగన్ రెడ్డి డొల్లతనాన్ని తెలియజేస్తోంది. వెసీపీ పాలనలో 30,196 మంది మహిళలు,చిన్నారులు మిస్సయ్యారు. 2019తో పోలిస్తే 2021 మహిళల అదృశ్యం ఘటనలు 43.45 శాతం చిన్నారుల అదృశ్యం ఘటనలు 53.61 శాతం పెరిగాయి. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 57 నెలల్లో మహిళలపై 2 లక్షలకు పైగా నేరాలు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరిగే నేరాల్లో 3వ వంతు ఆంధ్రప్రదేశ్ లోనే జరుగుతున్నాయి. దిశా చట్టం ప్రచారార్భాటానికే పరిమితమైయ్యిందన్నారు. మహిళలపై నేరాల పెరుగుదలకు జగన్ నాశిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ కూడా కారణాలుగా ఉన్నాయి. జాతీయ కుటుంబ, ఆరోగ్య సర్వే లెక్కల ప్రకారం రాష్ట్రంలో 15 నుంచి 19 ఏళ్ల మధ్య ఉన్న 12.6 శాతం బాలికలు గర్భం దాల్చుతున్నారు. ఈ దారుణాల్లో దేశంలోనే ఏపీ మూడో సానంలో ఉంది. ఇండియాటుడే సర్వే ప్రకారం ఏపీలో 1,33,447మంది వ్యభిచారకూపంలో చిక్కుకున్నారు. ఈ అమానుషాల్లో ఏపీ దేశంలోనే రెండో స్థానంలో ఉంది. మహిళా సంక్షేమకోతల వల్లే ఈ స్థితి వచ్చింది. అయినా మహిళలను బాగు చేశాను, మహిళలను ఉద్ధరించాను అని జగన్మోహన్ రెడ్డి చెప్పుకోవడం మోసకారితనమే.

## 30 కుటుంబాలు టిడిపిలో చేరిక



సింగరాయకొండ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని శానంపూడి గ్రామానికి చెందిన 30 కుటుం బాలు బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శానంపూడి గ్రామానికి చెందిన మద్దసాని కోటేశ్వరరావు, మాదాల శ్రీకాంత్, మాదాల అశోక్, పందింటి హరిబాబు, మోటుపల్లి బ్రహ్మయ్యలతో పాటు, వీరికి చెందిన 30 కుటుంబాలు బుధవారం మూలగుంటపాడు లోని మలినేని ఐటిఐ కళాశాల ప్రాంగణంలో కొండేపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దామచర్ల సత్యాల ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా చేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనపరెడ్డి సుబ్బారావు, నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాలు భేఖాతర్

### యదేచ్ఛగా ఆక్రమణలు పట్టించుకోని రెవెన్యూ అధికారులు

### ప్రభుత్వ పశువుల బీడు భూములను కాపాడాలని సర్పంచ్ వినతి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పంచాయితీ పరిధిలో ప్రభుత్వ పశువులబీడు భూమికి సంభం దించి రాష్ట్రహైకోర్టు మధ్యంతర ఆదేశాలు ఇచ్చినప్పటికీ రెవెన్యూ అధికారుల సహకారంతో కొందరు ఆక్రమణదారులు యదేచ్ఛగా ప్రభుత్వస్థలాన్ని అక్రమించుకుని రియల్ వ్యాపారం చేపడుతున్న స్థానిక రెవెన్యూ అధికారులకు ప్రభుత్వ పశువుల బీడుభూమిని కాపాడండి అని పిర్యాదు చేసినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని సి.ఎస్.పురం పంచాయితీ సర్పంచ్ శ్రీరాంపద్మావతి కోరారు. ఈ సందర్భంగా ఒకప్రకటనలో సర్పంచ్ మాట్లాడుతూ సిఎస్ పురం రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్లు 147/1లో ఎ513.00 సెంట్లు, 147/2లో ఎ157.00సెంట్లు, 147/4లో ఎ24.00 సెంట్లు,162/1లో ఎ47.77సెంట్లు, 162/2లో ఎ5.16 సెంట్లు,162/3లో ఎ11.47 సెంట్లు, దర్శి తిమ్మక్కపల్లి రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 123లో ఎ83.85సెంట్లు, రంగనాయునిపల్లె రెవెన్యూలో సర్వేనెంబర్ 123/1లో ఎ85.73 సెంట్లు ప్రభుత్వ పశువుల పోరంబోకు భూమికి సంభందించి ఎటువంటి కార్యక్రమాలు చేపట్టరాదని ఎవరూ ప్రభుత్వ పశువులబీడు భూమిలో ప్రవేశించరాదని రాష్ట్ర హైకోర్టు ఇటీవల మధ్యంతర ఆదేశాలు ఇచ్చినా లెక్కచేయకుండా గ్రామానికి చెందిన కొందరు ఆక్రమణదారులు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని రెవెన్యూ అధికారుల సహకారంతో పట్టాలు సృష్టించి సామాన్య ప్రజలను దగా చేస్తూ అమ్మకాలు జరుపుతున్నారని సర్పంచిగా ప్రభుత్వభూములను కాపాడవలసిన భాద్యతగా గ్రామస్థులకు న్యాయం చేయాలని పశువులబీడు అన్యాక్రాంతం కాకుండా కాపాడండి అని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవడంలేదని ఉన్నతాధికారులు స్పందించి పశువులబీడు ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని సర్పంచ్ శ్రీరాంపద్మావతి తెలిపారు.

## కార్మిక ద్రోహి సీఎం జగన్ రెడ్డి

### రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభంజనం

### ఎమ్మెల్యే ఏలూరి హ్యాట్రిక్ విజయం

### టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టముక్కల రఘురామరాజు



ఒంగోలు, మేజర్‌న్యూస్: కార్మికుల కడుపుకొట్టి ఉపాధి అవకాశాలను దెబ్బ తీసితంగా పాలన సాగిస్తూ రాక్షసానందం పొందుతున్న సీఎం జగన్మోహన్ రెడ్డి కార్మిక ద్రోహిగా మారారని టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టముక్కల రఘురామరాజు అన్నారు. బుధవారం టిఎన్టియుసి బస్సు యాత్రకు మార్టూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టిఎన్టియుసి, తెలుగుదేశం పార్టీ నాయకులు స్వాగతం పలికారు ఈ సందర్భంగా జరిగిన సభలో రఘురామరాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభంజనం ఖాయమన్నారు. పర్చూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హ్యాట్రిక్ విజయం సాధిస్తారని , కనివిని ఎరుగని రీతిలో అద్భుత విజయాన్ని సొంతం చేసుకోనున్నారు. నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అన్నారు. ఇసుక సిమెంటు ధరలు పెంచి భవన నిర్మాణ రంగాన్ని దెబ్బతీసి 40 లక్షల మంది ఉపాధిని దెబ్బతీసారన్నారు. చంద్రన్న బీమా నీరుగార్చి 2 కోట్ల 42 లక్షల మంది కార్మికులకు సామాజిక భద్రత తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు.జగన్ రెడ్డి పాలనలో భవన నిర్మాణ కార్మికుల బ్రతుకులు దుర్భరంగా మారాయి అన్నారు.వైసీపీ అధికారంలో వచ్చిన మొదటి రోజు నుండి ఇసుకను అందుబాటు లేకుండా చేసి నిర్మాణ రంగంపై ఆధారపడి బ్రతుకుతున్న సుమారు 40 లక్షల మంది కార్మికులకు నోట్లో మట్టి కొట్టాడన్నారు.ఇసుక అందుబాటులో లేకపోవటంతో దేశంలో ఎక్కడా జరగని విధంగా ఏపీలో 64 మంది భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు.ఏపీలో రిజిస్టర్డ్ భవన నిర్మాణ కార్మికుల సంఖ్య 22 లక్షల మంది వున్నారు. అన్ రిజిస్టర్డ్ భవన నిర్మాణ కార్మికులు సుమారు 20 లక్షలమంది వరకు వున్నారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చేనాటికి భవననిర్మాణ సెస్ కింద రాష్ట్రం వద్ద రూ.2,374 కోట్లు నిధులు వున్నాయని పేర్కొన్నారు.భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.479కోట్లు. ఇతర ఖర్చుల కింద చేసిన వ్యయం రూ.39 కోట్లు మాత్రమే. మిగిలిన రూ.1,855 కోట్లను రాష్ట్ర ప్రభుత్వ తన ఖాతాలోకి మళ్ళించుకుందన్నారు. భవన నిర్మాణ కార్మికులు పని చేసేటప్పుడు ప్రమాదవశాత్తు గాయపడితే నెలకు మూడు వేల రూపాయల చొప్పున మూడు నెలల పాటు సంక్షేమ బోర్డు ద్వారా ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకునేవారన్నారు.భవన నిర్మాణ కార్మికుడి భార్య గర్భిణీగా వున్న సమయంలో ఆసుపత్రి ఖర్చులు, మందులు, పౌష్టికాహారం కోసం రూ.20వేలు సహాయం అందించి అండగా నిలవడం జరిగిందన్నారు.భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశత్తూ చనిపోతే అప్పటికప్పుడు మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 15వేలు సంక్షేమ బోర్డు ద్వారా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరహరి శ్రీనివాసరావు సైదా, శ్రీనివాసరావు మార్టూరు మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, ఆదినారాయణ, మల్లికార్జున రావు, శివనాగేశ్వరరావు, శ్రీను, భుజంగరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

# బాలినేని విజయోత్సవ ర్యాలీ హాస్యాస్పదం

### – మీడియాతో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో ఎమ్మెల్యే బాలినేని చేపట్టిన విజయోత్సవ ర్యాలీ హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం డిసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలినేని తీరుపై ధ్వజమెత్తారు. బాలినేని విజయోత్సవ ర్యాలీ ఎందుకు నిర్వహించుకుంటున్నారో చెప్పాలని ప్రశ్నించారు. మీరు ఒక జీవో కాపి తోటి పేద ప్రజలను మోసం చేస్తున్నారని, ఆ జీవోలో ప్రకటించినటువంటి డబ్బు రిలీజ్ అయ్యి, రైతులు ఖాతాలో జమ అయ్యి, వాటిని రైతులు గవర్నమెంట్‌కి హ్యాండ్ ఓవర్ చేసి ప్రభుత్వం ఆ భూముల్లో రోడ్లు వేసి, ప్లాట్లు వేసి ,మరి ఎలక్ట్రికల్ లైన్లు వేసి పేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఎప్పుడు కట్టిస్తారు. ఈ 15 రోజుల్లో అని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. శ్రీనివాసరెడ్డి అంతకు ముందు కూడా ప్రతి ఎలక్షన్లలో గెలిచిన తర్వాత ఐదు సంవత్సరాలు ఊరుకోని హడావుడిగా ఎన్నికలకు వెళ్లే తరుణంలో పొజిషన్ లేని పట్టాలు పంపిణీ చేయడం ఆయన అలవాటులో భాగం కనుక ప్రజలందరూ కూడా దీన్ని గమనించి రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయొద్దని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి పేద ప్రజల అభివృద్ధికి పాటుపడేటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మరి ఒంగోలు నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ వుద్దండి మల్లికార్జునరావు, జిల్లా ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ దేవిరెడ్డి ఆదినారాయణ రెడ్డి, పీసీసీ సభ్యులు రసూల్, మండల పార్టీ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, జిల్లా నాయకులు ఉంగ రాలు శ్రీనివాసరావు సుదర్శి రవి, పఠాన కరీముల్లా ఖాన్, కరిముల్లా ఖాన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వా గుర్తింపు ఉన్న జర్నలిస్టు అందరికీ స్థలాలు ఇవ్వండి



బాపట్ల, మేజర్‌న్యూస్: అక్రిడిటేషన్ కార్డు లు ఉన్న జర్నలి స్టులందరికీ జర్నలిస్ట్ హౌస్ సైట్ స్కీం వర్తింప చేయా ల ని కోరుతూ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కు వినతి పత్రం అందజేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలి స్టులు.

## బాలికల హక్కులపై అవగాహనతో ఉండాలి



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ సమా జంలో ని బాలికల హక్కుల పై అవగాహన కలిగి ఉండా లని చైల్డ్ రైట్స్ అడ్వకేట్ ఫోరం కోఆర్డినేటర్ కీర్తన అన్నారు. బాలికల హక్కుల దినోత్సవాన్ని పురస్కరి ంచు కొని మండలంలోని చావలి, బలిజేపల్లి,వరహాపురం గ్రామాల్లో బాలల హక్కుల పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో వెయ్యి మంది మగవారికి 946 మంది మాత్రమే స్త్రీలున్నారని,ఈ నిష్పత్తిని పెంచేందుకు బాలిక లకు జన్మనిచ్చి, వారికి జీవించే హక్కు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని, సమాజంలో స్త్రీల పట్ల గౌరవం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు,ఈ సందర్భంగా పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెంకటేశ్వరమ్మ వాలంటీర్లు, బాలికలు,మహిళలు, ఆయా గ్రామాలలోని ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు



కొల్లూరు,మేజర్‌న్యూస్: కొల్లూరు మండలపరిధిలోని దోనేపూడిజిల్లా పరిషత్ హైస్కూలు ఆవరణలోజాతీయ బాలికా దినోత్సవ వేడుకలు ఏర్పాటుచేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ విజయలక్ష్మి అంగన్వాడీ సూపర్వైజర్ నాగరాజు కుమారి హాజరయ్యా రు ఈ కార్యక్రమంలో బాలికల హక్కు గురించి, బాల్య వివాహాల గురించి,విద్య, ఆహారం, పోషకాహారం గురించి బాలికలకు వివరించడం జరిగింది.

## రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు స్వీకరణ



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఏ.మల్లిఖార్జున రావు బుధవారం బాధ్య తలు తీసుకున్నారు. తాడే పల్లి అర్బన్ సి.ఐగా విధులు నిర్వహిస్తు సాధారణ బదిలీ లో భాగంగా రేపల్లె రూరల్ వచ్చారు. సిబ్బంది పుష్ప గుచ్చాలను ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు శాంతి భద్రతలను కాపాడటంలో అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలా పాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామ న్నారు. మట్కా, గుట్కా, పేకాట, ఇసుక అ క్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. స్నేహపూరిత వాతావరణంలో విధులు నిర్వహిస్తు లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా పరిరక్షిస్తానని అన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

# మాగుంట రాఘవరెడ్డికి ఘన స్వాగతం

కురిచేడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎంపీ మా గుం ట శ్రీనివాసరెడ్డి తనయుడు మాగుంట రాఘవరెడ్డి బుధవారం ఒంగోలు జిల్లా పలు ప్రాంతాలలో సుడి గాలి పర్యటన చేశారు. అందులో భాగంగా కురిచేడు మండలం దేకనకొండ గ్రామంలో వెలసిన పురాతన దేవాలయమైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆల యంలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఆయనను కల వడానికి కురిచేడు మండలంలోని మా గుంట అభి మానులు కలిసి మీ రాక మాకు చాలా ఆనందంగా ఉంది మీ మాగంట కుటుంబీకులు ఈ జిల్లాకు ఎన లేని సేవలు అందించారు. ఏ సమస్య వచ్చినా మేము న్నామంటూ ఆదరించే వ్యక్తులని నిత్యం ప్రజా సేవ చేసే రాజకీయ నాయకుల్లో ముందు వరుసలో నిలిచే కుటుంబం మీదని. ఈ ప్రకాశం జిల్లాలో వెనకబ డినతనాన్ని పోగొట్టాలి అనే దృఢ సంకల్పంతో మారు మూల ప్రాంతాల్లో లాభాపేక్ష లేకుండా మాగంట కాలేజీలను స్థాపించి బడుగు బలహీన పేద మధ్య తర గతి విద్యార్థులు చదువుకొని ఉన్నత ఉపాధిని పొంద టానికి కారణం మీ దాతృత్వమేనని అలాంటి మీ కుటుంబంను ప్రకాశం జిల్లా ప్రజలు ఎల్లప్పుడూ ఆదరిస్తారని మీకు రాజకీయ పార్టీలతో సంబంధం ఉండదని మీ మీద ప్రేమ వల్ల ఏ పార్టీకైనా ప్రజలు మీ వెనకే ఉంటారని ఆయనతో ముచ్చటించారు. మాగుం ట రాఘవరెడ్డి కూడా తండ్రికి తగ్గ తనయుడిగా మా గంట శ్రీనివాస్ రెడ్డికి మించి ప్రజలతో ఆప్యాయతగా అనురాగంతో సంతోషంగా సరదాగా అందరిని పలక రించి ముచ్చటి పెట్టుకున్నారు. ఆయన ప్రతి పలుకు వెనక ఎంతో ఆప్యాయత అనురాగం కనిపిస్తుంది. దానిని గమనించిన మాగంటి కుటుంబ అభిమానులు చాలా చాలా ఆనందపడ్డారు. మాగుంట రాఘవరెడ్డి మనము ఊహించిన దాని కంటే చాలా ఉదార స్వభావమునుడు దాతృత్వం కలిగిన మనిషి ప్రజలను



ఆదరించే నిజమైన రాజకీయ లక్షణాలు రాజకీయ దక్షత రాజకీయ నాయకత్వం నిండుగా కలిగిన వ్యక్తి త్వం కలిగిన వ్యక్తి అని ఆయనను కొని ఆడారు. ఖచ్చి తంగా ఎంపి స్థానంలో ప్రకాశం జిల్లాకి ఎంపీ స్థానంలో నిలబడాలని యువతకు నీవు చాలా అవసరమని నీలా ంటివారు రాజకీయ ప్రవేశం చేయాల్సిన సమయం కూడా ఇదేనని నిన్ను ప్రకాశం జిల్లాకు ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించుకొనే బాధ్యత మాదే అని మాగు ంట రాఘవరెడ్డితో అన్నారు. మాగుంట రాఘ వరెడ్డి స్పందిస్తూ దేవుడు ఆశీస్సులు మీ ఆదరణ ఉంటే తప్పకుండా రాజకీయ ప్రవేశం చేస్తానని తెలిపారు.

# పరిటాల యువసేన ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



రేపల్లె, మేజర్‌న్యూస్: మాజీమంత్రి టీడీపీ నాయకులు పరిటాల రవీంద్ర 19 వ వర్ధంతి సందర్భంగా మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చెయ్యటం అభినందనీయం అని శాసన సభ్యులు అనగాని సత్య ప్రసాద్ అన్నారు. పట్టణంలోని పరిటాల యువసేన కార్యాలయంలో బుధవారం పరిటాల రవీంద్ర వర్ధంతి వేడుకలు నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మెగా రక్త దాన శిబిరాన్ని ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద మాట్లాడుతూ పరిటాల యువసేన, ఎన్టీఆర్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిభిరం ఏర్పాటు చెయ్యటం అభినందనీయం అన్నారు. గత 17 సంవత్సరాలుగా పరి టాల యువసేన నాయకులు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. కరోన మహమ్మారి తీవ్రంగా ఉన్నప్పు డు నియోజకవర్గంలోని ప్రజలకు పలు సేవలు అందిం చారని చెప్పారు. రక్త దానం చెయ్యంటం.. ప్రాణ దానంతో సమానమని అన్నారు. కార్యక్రమంలో పరిటాల యువసేన అధ్యక్షులు దండ మూడి ధరణి కుమార్, మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య,నిజాంపట్నం జిల్లా పరిషత్ సభ్యులు నర్రా సుబ్బయ్య, నాయకులు జీవి నాగేశ్వరరావు, వేమూరి అజయ్, ధర్మతేజ, రవి,తెలుగుదేశం పార్టీ నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రబి పంటలో యాజమాన్య పద్ధతి పై అవగాహన సదస్సు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: రబీ పంటలో యాజ మాన్య పద్ధతులపై అవగాహన కలిగి ఉండి, అధిక దిగు బ డులు సాధించాలని జిల్లా వ్యవసాయ శాఖ ప్రత్యేక అధికారి ఆర్ విజయ్ బాబుఅన్నా రు.బుధవారం వేమూరు మండల పరిధిలోని గ్రామాలలో రబి పంటలను పరిశీలించారు. అనంతరం చావలి గ్రామంలో ఆర్‌బికే నందు రైతులతో, మండల వ్యవసాయశాఖ అధికారి సునీత అధ్యక్షతన అవ గాహన సదస్సు నిర్వహించారు.రబి సీజన్లో రైతులు, మొక్క జొన్న,తెల్లజొన్న మినుము,పెసర పంట లు సాగు చేశాం న్నారు.మినుము,పెసర పంటల్లో ఆకు మచ్చ తెగులు నివా రణ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. మొక్క జొన్న పంటలో కత్తెర పురుగు నివారణ పై దృష్టి సారిం చాల ని సూచించారు. రైతులు యాజమాన్య పద్ధతులను పాటి స్తూ, వ్యవసాయశాఖ అధికారుల సూచనల మేరకు ఎరు వులు, పురుగు మందులు వాడుకోవాలని తెలియజేశా రు.ఈ సంద ర్భంగా పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో ఆర్ బి కే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి బాపట్ల జిల్లా నూతన కమిటీ



రేపల్లె, మేజర్‌న్యూస్: మాదిగ ఉపకులాల అభివృద్ధి ధ్యేయ ంగా ఎస్సీ వర్గీకరణ కోసం సామాజిక ఉద్యమాల పితామ హుడు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నిరంతరం శ్రమిస్తు న్నారని ఉత్తర కోస్తా ఆంధ్ర జిల్లాల ఇన్చార్జి ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని నూతన కమిటీ ని ఎంపిక చేశారు. ఎమ్మార్పీఎస్ నూతన బాపట్ల జిల్లా కమిటీని ఎన్నుకొన్నారు. బాపట్ల జిల్లా ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షు లుగా దుడ్డు వందనం మాదిగ,ఉపాధ్యక్షులుగా నల్లూరి కిషోర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గా యాజలి గోపి,అధికార ప్రతినిధి గా ఆరుమళ్ళ దేవరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ గా అత్తింటి అభి,ప్రచార కార్యదర్శి గా మారుతి ప్రసాద్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ముమ్మడివరపు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన వారు కృష్ణ మాదిగ ఆశయాల మేరకు చిత్తశుద్ధితో భవిష్యత్తులో పనిచేయాలని కోరారు. మహాజన సోషలిస్ట్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య మాదిగ మాట్లాడుతూ రేపల్లె పట్నం నందు నూతన కమిటీలు ఎంపిక జరగడం శు భపరిణామం అని, అలాగే ఈనెల 28వ తారీకు రేపల్లె పట్టణము నందు జరుగుచున్న డాక్టర్ బాబు జగజ్జీవన్ రావ్ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులుగా కిషోర్



రేపల్లె, మేజర్‌న్యూస్: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులుగా రేపల్లె మండలం నల్లూరుపాలెం గ్రామానికి చెందిన నల్లూరి కిషోర్ మాదిగ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ మాదిగల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామని మాదిగ జాతి అభివృద్ధి మా ధ్యేయం అన్నారు ఈ సందర్భంగా కిషోర్ ను పలువురు అభినందించారు.

## కిట్స్‌లో జాతీయ బాలికల దినోత్సవం



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం రోజున జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఏ.అమృతవల్లి మాట్లాడుతూ బాలికలు సమాజంలో సముచిత స్థానం బాలురు తో పాటు కలిగి ఉండాలని ప్రతి విషయ ంలో బాలురుతో పాటు సమానంగా చూ డాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి, కళా శాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగ నాయకులు, కళాశాల ఏవో బి.ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పివి అనిల్ కుమార్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, పి.రామ్మోహన్, కే.రాముడు, కే.కిషోర్ బా బు, స్వరూప రాణి, హరిత, సుష్మ, ఐశ్వ ర్య, ఉపాధ్యాయనీ, విద్యార్థినీ, మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

## వేటపాలెంలో బాలికల దినోత్సవం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరి ధిలోని వేటపాలెం జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ నందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వేట పాలెం పరిధిలో జాతీయ బాలిక దినో త్సవం కార్యక్రమంను నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలు నేటి సమాజం అనే టాపిక్ పై డిబేట్ నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందిం చటం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్, ఏసీడీపీఓ, సూపర్వైజర్స్ పాల్గొన్నారు. ఆడ పిల్లలకు గుడ్‌టచ్, బాడ్ టచ్, చైల్డ్ హెల్ప్లైన్, బాల్య వివా హాలు, మొదలగు వాటి గురుంచి అవగా హనా కల్పించటం జరిగింది. ఈ కార్యక్ర మంలో పి.దుర్గా ప్రసాద్ (ఎహ ఎం), ఎం.సుచిత్ర ఏసీడీపీఓ, ఎస్.పుష్ప వల్లి సూపర్వైజర్, ఎస్.లీలావతి, బి.కు ముద వతి, కే.ప్రసన్న కుమారి పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా తిరుగుతున్న బాలుడు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక రైల్వే స్టేషన్‌లో గత రాత్రి ట్రైన్ నెంబర్ 17261 గుంటూరు-తిరుపతి వెళ్లే ట్రైన్ ఎస్4 కోచ్‌లో తొమ్మిది సంవత్సరాల బాలుడు అనుమానాస్పదంగా ప్రయాణిస్తుంటే అది గమనించిన టికెట్ కలెక్టర్ వనిల్ కుమార్ వెంటనే అతనిని స్థానిక గిద్దలూరు రైల్వే రక్షక దళ పోలీసులకు అప్పగించారు బాలుడిని వివరాలు కోరగా బాలుడి పేరు ఎం.డి అలీ, తండ్రి పేరు మోహి, తల్లి పేరు సాజిద స్వస్థలం గుంటూరని నాకు ఎవ్వరూ లేరని తెలియపరుస్తున్నాడు తప్ప ఎటువంటి పూర్తి వివరాలు మాత్రం తెలియపరచడం లేదు. బుధవారం ఉదయం ఇంచార్జ్ సిడిపిఓ జ్యోతి ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ జాకీర్ హుస్సేన్‌కు రైల్వే రక్షక దళ పోలీసులు అప్పగించారు. బాలుడు స్కూల్ యూనిఫామ్ బ్లాక్ షూస్ ధరించి ఉన్నాడని సిడిపిఓ అధికారులు ప్రస్తుతం బాలుడిని ఒంగోలు బాలసదన్‌కు సురక్షితంగా తరలించారు. బాలుడికి సంబంధించిన తల్లితండ్రులు గాని బంధువులు గాని ఒంగోలు బాలసదన్‌లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే రక్షక దళ ఇన్స్పెక్టర్ జి.తిరుపతిరావు(నరసరావుపేట),ఎస్ఐ పిచ్చిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ అల్తాఫ్, కానిస్టేబుల్ శేషయ్య, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడు నాభం రేబియా కలిసిన బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కనిగిరి అసెంబ్లీ మురగమి గ్రామంలో వికసిత భారత్ సంకల్ప యాత్రలో రాజ్య సభ మెంబర్ నాబం రెబియా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, జిల్లా బీజేపీ అధ్యక్షుడు పీవీ శివా రెడ్డి, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జె.వి.నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనే యులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు కొప్పురపు నాగేశ్వర రావు, పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె.ఖాదర్ వలీ, పట్టణ మైనార్టీ ఉపాధ్యక్షులు నజీర్, పట్టణ ఓబీసీ అధ్యక్షులు రమణ, నియోజక వర్గ ఎస్సీ మోర్చా ఇంఛార్జి బండారు జయ ప్రసాద్, బీజేపీ నాయకులు ఆవుల సురేష్, జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## దళితుల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం



పామూరు, మేజర్‌న్యూస్: దళితుల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు డోలా శేషాద్రి అన్నారు. బుధవారం సాయంత్రం పట్టణం లోని డోలా క్యాంపు కార్యాల యంలో మీడియా సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా డోలా శేషాద్రి మాట్లాడుతూ అధికారం చేపట్టిన వైసిపి దళితులను ఆదుకోవడంలో ఘోరంగా విఫలం చెందింది అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మోసగించిన వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు కలిసికట్టుగా ఉండి వైసిపిని బంగాళాఖాతంలో కలిపి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలన్నారు. 90 రోజుల్లో ఎన్నికలు రాబోతున్నాయని టిడిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు శేషం మోషే పాల్గొన్నారు.

# రహదారుల పై ప్రమాదాలను అరికట్టండి: జిల్లా కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: రహదారుల పై ప్రమాదాలను పూర్తిస్థాయిలో అరికట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రహదారుల భద్రతపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు.ప్రజల ప్రాణాలు రక్షించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏదైనా ప్రమాదాలు జరిగితే క్షతగాత్రులను తక్షణమే వైద్యశాలకు తరలించి, వారికి వైద్యం అందించేలా చూడాలన్నారు. జాతీయ రహదారిపై నమోదవుతున్న కేసులు నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇప్పటికే గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు అవసరమైన నిధులు మినరల్ ఫండ్ నుంచి వినియోగించాలన్నారు. రహదారి భద్రతకు సంబంధించిన నియమ నిబంధనలపై లారీ డ్రైవర్లకు విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. వాహనాలు, డ్రైవర్ల లైసెన్స్ ల పునరుద్ధరణకు వచ్చే సమయంలో వాహనాల కండిషన్ నిశితంగా పరిశీలించాలన్నారు. అలాగే రహదారుల భద్రత, నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించాలని ఆయన పలు సూచనలు చేశారు. అద్దంకి-నార్కెట్ పల్లి జాతీయ రహదారిపై ప్రమాదాలు కాస్త తగ్గుముఖం పట్టాయన్నారు. 216 జాతీయ రహదారిపై ప్రమాదాలు మరింత తగ్గేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వాహనాలు నడపడంపై కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. ప్రమాదాలు జరగడానికి కారణాలను యువతకు వివరించాలన్నారు. 2022 సంవత్సరంలో జిల్లాలో 645 ప్రమాదాలు నమోదయాయన్నారు. 2023 సంవత్సరంలో 568 ప్రమాదాలు జరిగాయన్నారు. వీటిని పూర్తిగా తగ్గించేలా ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయాల న్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. జాతీయ రహదారిలోకి ప్రవేశించే అప్రోచ్ రోడ్లు, గ్రామాల నుంచి వచ్చే ప్రధాన రహదారుల వద్ద బ్యారికెట్లు ఏర్పాటు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కింద గడిచిన ఏడాదిలో 1,806 కేసులు నమోదు చేశామన్నారు. వారికి రూ.22.87 లక్షలు జరిమానా విధించామన్నారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ పి మహేష్, రవాణా శాఖ అధికారి ఏ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీనివాసులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, మోటర్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు రాంబాబు, రంగారావు, సహాయ ఎం.వి.ఐలు కిషోర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతను వెలికి తీసేందుకే పోటీలు: బూచేపల్లి





దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థులలో దాగి ఉన్నా సృజనత్మకతను వెలికి తీసేందుకు క్రీడలు దోహద పడతాయని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. దర్శిలో నియోజకవర్గం స్థాయి ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను బుధవారం ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివ ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమెల్యే, దర్శి వైకాపా ఇంచార్జ్ శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత విద్యాపై ప్రత్యేక దృష్టి సారించి నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలు రూపు రేఖలను మార్చడాని అన్నారు. ప్రతి పేద వాడికి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాల లో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ క్రీడలను జగనన్న ప్రొత్సహించి క్రిడ పోటీలను ఏర్పాటు చేసినట్లు శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మహేశ్వర రావు, యంపిడిఓ హనుమంత రావు, ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## సాగు నీటిని విడుదల చేసిన మంత్రి మేరుగ



మద్దిపాడు, మేజర్‌న్యూస్: బుధవారం మద్దిపాడు మండలం మల్లవరంలోని గుళ్లకమ్మ ప్రాజెక్టు వద్ద కొబ్బరికాయ కొట్టి స్విచ్ ఆన్ చేసి సాగునీటిని సంతనూతలపాడు వైఎస్సార్సీపీ సమన్వయకర్త రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మేరుగ నాగార్జున విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట స్థానిక మండల, నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

### సీతారామరెడ్డికి మంత్రి మేరుగ నివాళి



మద్దిపాడు, మేజర్‌న్యూస్: బుధవారం మద్దిపాడు మండలం గార్లపాడు గ్రామంలో మరణించిన వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వాసేపల్లి సీతారా మరెడ్డి మృతదేహానికి సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వ యకర్త, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ మేరుగ నాగార్జున మంత్రి పూల మాల వేసి ఘనం గా నివాళులర్పించారు. ఆయన వెంట స్థానిక మండల నాయకులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ జాతి రత్న కర్పూరి ఠాగూర్‌కీ భారత రత్న అవార్డు



మార్టూరు, మేజర్‌న్యూస్: బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరి ఠాగూర్ 100వ జయంతి సందర్భంగా భారత రత్న అవార్డు ఇవ్వడం పట్ల మార్టూరు నాయి బ్రాహ్మణ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు బుధవారం ఆయన చిత్రపటానికి నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం నేతలు మాట్లాడుతూ క్షౌర సాంప్రదాయ కుటుంబం నుండి అంచలంచలుగా బీహార్ రాష్ట్ర రాజకీయాలలో ఎదిగి విలువలతో ఒదిగి బడుగు బలహీన వర్గాల పెన్నిధిగా సమసమాజ దార్శనికుడిగా ఎందరో నేతలకు ఆదర్శకుడిగా నిలిచి నేడు భారతరత్నగా వెలుగొందిన నాయి బ్రాహ్మణ జాతి రత్నం కర్పూరి ఠాగూర్ కీ భారతరత్న అవార్డు రావడం పట్ల సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా నాయి బ్రాహ్మణ జాతి జీన్స్ లోనే విలువలు ఉన్నాయనీ, ఆ విలువలకే కర్పూరీ ఠాకూర్ రూపంలో భారతరత్న వరించిందని గుర్తు చేశారు. ఆత్మగౌరవానికై పరితపిస్తున్న నాయి బ్రాహ్మణ జాతికి కీర్తివై నిలిచింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.శ్రీనివాసరావు ఎన్.వెంకట్రావు, ఏ.రామారావు ఎం.శ్రీనివాసరావు, సిహెచ్ కోటేశ్వరరావు, ఎం.జులబరావు, నాయి బ్రాహ్మణ సంఘ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# నూతన దైవజనుల కమిటీ ఏర్పాటు



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలో క్రైస్తవ మందిరాలలో పనిచేస్తున్న దైవజనులు (పాస్టర్స్) అందరూ కలిసి బుధవారం స్థానిక కురిచేడు ఎన్ఎస్‌పి కాలనీలో గల బ్రదరన్ అసెంబ్లీ చర్చిలో 40 దైవజనులు సమావేశమయ్యారు. వీరందరూ నూతన కమిటీగా ఏర్పడి దానికి యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ కమిటీగా పేరు పెట్టుకున్నారు. ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షుడు కిరణ్ బాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు మంచిని అలవారిచే దైవజనులు (పాస్టర్స్) నిత్యజీవితంలో పలు రకాలైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీటన్నిటిని వ్యక్తిగతంగా పరిష్కారం చేసుకొనుటకంటే అందరం కలిసికట్టుగా సమస్యలు పరిష్కరించుకోవటం మంచిదని ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని అందుకోసం కమిటీగా ఏర్పడి పోరాడితే దైవజనుల అందరికీ మంచిదని అన్నారు. ఈ కమిటీని ప్రతి రెండు సంవత్సరాలకోసారి కమిటీ సభ్యులు పనితీరును బట్టి పదవులు కల్పించి మార్పులు చేసుకునే అవకాశం ఉండేలా నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నాము ఈ కమిటీ యొక్క విధివిధానాలను అందరూ గౌరవించాలి బాధ్యతగా పాటించాలి అప్పుడే ప్రతి ఒక్క దైవజనుడికి న్యాయం కోరుతుందని నిత్యజీవితంలో ధైర్యంగా ఉండగలమని తెలిపారు. అనంతరం మండల దైవజనుల అధ్యక్షులుగా గండి సుందర్ రావు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గండి సుందరం మాట్లాడుతూ మాకిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని ఏర్పాటు చేసినా నూతన కమిటీకి అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యకు ముందుండి నా వంతు కృషిచేసి పరిష్కార మార్గాన్ని చూపుతానని తెలిపారు. కమిటీ ఉపాధ్యక్షులుగా డి.కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా జె.ఇజ్రాయిల్, ఉప కార్యదర్శిగా టీ.సురేష్, ట్రెజరర్‌గా డి.శ్రీనివాస్, గౌరవాధ్యక్షులుగా ముక్తిపుడి కిరణ్ బాబు, ప్రధాన సలహాదారులుగా కె.షాలెంరాజు, టీ.ప్రభుదాస్‌లు ఎంపిక కాగా కార్యవర్గ సభ్యులుగా జి.సంసోన్, జి.పేతురు, వై.హనోక్‌లను ఎన్నుకున్నారు. అనంతరం యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని దైవజనులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దైవజనులు జి.జయరావు, ఎం.తిమోతి తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు నుంచే పోటీ చేస్తా :మాగుంట



దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలు నుంచే రాబోయే ఎన్నికలలో పోటీ చేస్తానని యంపి మాగుంట శ్రీనివాస రెడ్డి తనయుడు, యువ నేత రాఘవ రెడ్డి అన్నారు. దర్శిలో కౌన్సిలర్ వి.సి.రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో రాఘవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ ఒంగోలు పార్లమెంట్ నుండే పోటీ చేస్తామని తెలిపారు. త్వరలోనే ఏ పార్టీ నుండి పోటీ చేసేది చెబుతామని అన్నారు. మాగుంట అభిమానులు ఇష్ట మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎవ్వరు ఎంత ఇబ్బంది పెట్టిన ఎల్లప్పుడూ ప్రజలు పక్షానే ఉండి వారికీ అండగా ఉంటామన్నారు. కౌన్సిలర్ వి.సి.రెడ్డి ఆధ్వర్యంలో మాగుంట రాఘవ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. కురిచేడు రోడ్డులోని పెద్ద కాల్వ వద్దనుండి కొత్త పాలెం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వితలా పురం సర్పంచ్ మారం ఇంద్ర సేన రెడ్డి, మాజీ సర్పంచ్ పులి బ్రహ్మ రెడ్డి, తాళ్లూరు యంపిపి తాటికొండ శ్రీనివాసరావు, జిల్లా యువజన అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సామంతా పూడి, ఉయ్యాల వాడ, పసుపు గళ్ళు సర్పంచ్ లు వెంకయ్య, మురళీ, వరగని బాల సుందర రావు, ముండ్లమూరు మండల కన్వీనర్ బిజ్జం సుబ్బారెడ్డి, దర్శి జె.సి. ఎస్ కన్వీనర్ బత్తి నేని వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చంద్రగిరి గురువారెడ్డి, మాజీ యంపిపి ఇత్తడి దేవదానం, సొసైటీ ఛైర్మన్ చెన్నారెడ్డి, మాజీ జడ్.పి.టి.సి దామర్ల చంద్ర యాదవ్, ఎ.పి.హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ అంజలి ప్రసాద్ రెడ్డి, యల్లమంద రెడ్డి, వైకాపా జిల్లా ట్రేడ్ యూనియన్ సెక్రటరీ కూకట్ల వీర బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో 55 వైసీపీ కుటుంబాలు చేరిక



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వెలిగండ్ల మండలంలో భారీగా తెలుగుదేశంలో చేరికలు ప్రారంభమైన తొలిత మండల పరిధిలోని :హుస్సేన్ పురం పంచాయతీ పరిధిలోని బొంతగుంట్ల పల్లి ఎస్సీ కాలనీకి చెందిన 55 కుటుంబాలు మూకుమ్మడిగా వైస్సార్ సీపీ నుండి టీడీపీలోకి బుధవారం చేరారు. వీరిని టీడీపీ ఇంచార్జి డా ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఎస్సీ కాలనీలోని అన్ని కుటుంబాలు టీడీపీలోకి రావడంతో వారికి ఉగ్ర ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీడీపీలో చేరిన వారిలో బడ్డీపూడి వెంగయ్య కంచర్ల జయరావ్, ఆదాము వేశపోగు రామయ్య, వెలుగొండయ్య, శ్యామెల్‌తో పాటు మొత్తం కాలనీ లోని 55 కుటుంబాలు చేరాయి ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ జగన్ రెడ్డి హాయంలో ఎస్సీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, పేరుకు మాత్రమే ఎస్సీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆ నిధులను వేరే పథకాలకు మల్లించి అన్యాయం చేశారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకట రెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు కర్ణాటి భాస్కర్ రెడ్డి, అక్కి శ్రీనివాసులు రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మత్తుముల మహేష్ రెడ్డి, దేవేండ్ల మాధవ, బూత్ ఇంచార్జి అక్కి రాజేంద్ర, పెద్దిరెడ్డి, మాజీ యంపిటిసి సభ్యులు వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ పార్టీ అధ్యక్షులు అక్కి తిరుపతి రెడ్డి, బసిరెడ్డి ఆదినారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ ఇత్తడి చిన్న మాలకొండయ్య, తెలుగు యువత అధ్యక్షులు దేవేండ్ల మాల్యాద్రి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇచ్చేది గోరంత... దోచేది కొండంత

**- టీడీపీలో కొనసాగుతున్న వలసలు**

**- పాతముద్దపాడుకు చెందిన 15 కుటుంబాలు చేరిక**



కనిగిరి, మేజర్‌న్యూస్: దళితులపై దాడులు చేసి డోర్ డెలివరీ చేసే సంస్కృతిని వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో పీసీ పల్లి మండలం పాత ముద్దపాడుకు చెందిన 15 దళిత కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితులకు న్యాయం చేసింది.. చేసేది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. డ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకమ ద్వారా చంద్రన్న పాలనలో కోటిముంది మహిళలు ఒక్కొక్కరు సమానంగా రూ.20 వేలు లబ్ధి పొందగా జగన్ రెడ్డిపాలనలో ఒక్కొక్క మహిళ పొందిన లబ్ధి రూ.15 వేలకు తగ్గిపోయిందని చెప్పారు. ఈ విధంగా 50 లక్షలమంది డ్వా క్రా మహిళలక జగన్ రెడ్డి టోకరా వేశారని తెలిపారు. నేడు రాష్ట్రంలో కోటి 14 లక్షల మంది డ్వాక్రా మహిళల్నుంటే 79 లక్షలకే కుదించారని ఇలా 35 లక్షల మందికి మొండిచేయి చూపించారని పేర్కొన్నారు. పిన్నమ్మ తాళి తెంచిన నరహంతకులని రక్షిస్తున్న జగన్ రెడ్డి మహిళా ద్రోహి కాదా? చెల్లికి ఆస్తిలో భాగం ఇవ్వని జగన్ రెడ్డి ప్రజలకు ఏమి న్యాయం చేస్తాడని అన్నారు. పార్టీలో చేరిన వారిలో ముద్దా రోశయ్య, గంధం భాస్కర్, వినోద్, ప్రదీప్, ప్రకాష్, డేవిడ్, ఇస్మాయిల్, కొండయ్య, నాని, కృపాసాగర్, యోహాన్, శ్రీను తదితరులు ఉన్నారు.

## పేస్‌లో జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉమెన్ ఎంపవర్ మెంట్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులకు డిబెట్, టెడ్ టాక్ అంశాలపై పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థినీ విద్యార్థుళ పాల్గొన్నారు. ఈ బాలికా దినోత్సవం మొదటి మహిళా ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన స్వర్గీయ ఇందిరా గాంధీ పేరున జరుపుకుంటారు. ముఖ్య ఉద్దేశ్యం మహిళా సాధికారత, లింగ సమానత్వాన్ని ప్రోత్సమించడానికి ఎన్నుకున్నారన్నారు. బాలికలు వారి హక్కుల గురించి, శిక్ష, ఆరోగ్యం, ఉపాధిపై అవగాహన కలిగించేలా కళాశాల విద్యార్థులు తమ అభిప్రాయాలను డిబెట్ రూపంలో తెలియచేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డా.మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, అడ్మిషన్ డైరెక్టర్ డా.ఆర్.వీరాంజనయులు, ఏఓ యం.రమణ బాబు, డీన్ రూపా ఆకాష్, డబ్ల్యుఈసి కన్వీనర్ ఎన్.వైష్ణవి, కళాశాల మహిళా సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డిని పరామర్శించిన మాగుంట రాఘవరెడ్డి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్న తాళ్లూరు జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డిని ఆయన నివాసంలో పరామర్శించిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి కుమారుడు పారిశ్రామికవేత్త ప్రకాశం జిల్లా వైసీపీ యువ నాయకులు



మాగుంట రాఘవ రెడ్డి వీరితోపాటు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఎడమకంటి వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ అంజలి ప్రసాద్ రెడ్డి, కోఆప్షన్ కరీముల్లా, సర్పంచులు సుమలత శ్రీకాంత్ రెడ్డి, చార్లెస్ సర్జన్ వలి, మండలంలోని నాయకులు పాల్గొన్నారు.



## బూచేపల్లిని కలిసిన జెసిఎస్ కన్వీనర్‌లు

దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల జె.సి.ఎస్ కన్వీనర్‌లు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఆమె తనయుడు మాజీ ఎమెల్యే శివ ప్రసాద్ రెడ్డిని నియోజకవర్గంలో జె.ఎ.సి కన్వీనర్‌లు కలిశారు. దర్శి,తాళ్లూరు, ముండ్లమూరు, దొనకొండ జె.సి.ఎస్ కన్వీనర్ లు వెంకటేశ్వర్లు, యాడిక శ్రీనివాస రెడ్డి, మేడికొండ జయంతి, పోలయ్యలు మర్యాద పూర్వకంగా కలిశారు. శివ ప్రసాద్ రెడ్డిని అభినందించారు. పార్టీ అభ్యర్థి విజయానికి శక్తి వంచన లేకుండా పనిచేసి గెలిపిస్తామని అన్నారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ వెంకాయమ్మ, శివ ప్రసాద్ రెడ్డిని పూల మాల, శాలువాతో ఘనంగా సన్మానించారు.

## భవనాసి పంట కాలువకు నీటిని విడుదల చేసిన ఇన్చార్జి హనిమిరెడ్డి

అద్దంకి, మేజర్ న్యూస్: మండలంలోని సింగరకొండ భవనాసి చెరువు కింద ఉన్న పంట కాలువకు వైఎస్ఆర్సిపి అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి బుధవారం సాగు నీటిని విడుదల చేశారు. సింగరకొండ



వద్ద నుంచి వేలమూరిపాడు వరకు ఉన్న పంట కాలువను ఇటీవల తన సొంత ఖర్చులతో మరమత్తులు చేయించారు. ఈ నేపథ్యంలో బుధవారం పంటల సాగు నిమిత్తం నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల పార్టీ కన్వీనర్లు కాకాని రాధాకృష్ణమూర్తి, గుజ్జుల జగన్మోహన్ రెడ్డి, అవిశన ప్రభాకర్ రెడ్డి, ఎర్రిబోయిన తిరుపతయ్య, యర్రా చౌదరి బాబు, శ్రీనివాసరావు, లక్కెన బోయిన రవికుమార్, గుంజి కోటేశ్వరరావు, మోరసా సుబ్బారావు, చిరంజీవి, తదితరులున్నారు.

## మాగుంటతోనే మా పయనం

**- మండల కన్వీనర్ సుబ్బారెడ్డి**

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు యంపి మాగుంట శ్రీనివాస రెడ్డితోనే తమ రాజకీయ పయనం అని మండల వైకాపా కన్వీనర్ బిజ్జం



సుబ్బారెడ్డి అన్నారు. ఒంగోలు యంపి మాగుంట శ్రీనివాస రెడ్డి తనయుడు, యువ నేత మాగుంట రాఘవ రెడ్డిని మండల వై సి.పి కన్వీనర్ బిజ్జం సుబ్బారెడ్డి కలిశారు. మాగుంట రాఘవ రెడ్డి దర్శిలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. రాఘవ రెడ్డిని కలిసి ఆయనను సన్మానించారు. మాగుంట కుటుంబం అంటే మంచి పేరు ఉందని సుబ్బారెడ్డి అన్నారు. మాగుంట తోనే మా పయనం అని కన్వీనర్ సుబ్బారెడ్డి తెలిపారు. రాఘవరెడ్డిని



పసుపు గళ్ళు సర్పంచ్ వరగని బాల సుందర రావు, రామ్ ముసల రెడ్డి, సి.హెచ్ శ్రీనివాస రెడ్డి, వివిధ గ్రామాలకి చెందిన నాయకులు కలిశారు.

## దళిత ప్రజాప్రతినిధులు రాని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్

# కమిటీ సమావేశం ఎందుకు?

### జిల్లాకు ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ ఫండ్స్ మంజూరు చేయాలి - మంత్రి ఆదిమూలపుతో దళిత నేత నీలం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో ఇళ్ల స్థలాల కోసం తన బంధువైన బాలినేని డిమాండ్తో ముఖ్యమంత్రి జగన్ 210 కోట్లు కేటాయించారని, అలాగే జిల్లాకు రావలసిన ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ ఫండ్ రెండున్నర కోటి రూపాయలు దళిత మంత్రులైన మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్‌లు ఇప్పించాలని మంత్రి ఆదిమూలపు సురేష్‌ను దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేశారు. బుధవారం మంత్రి సురేష్‌ను క్యాంపు కార్యాలయంలో కలిసి జిల్లాలో ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్స్, ఉద్యోగాల మంజూరులో కలెక్టర్ అలసత్వంపై ఫిర్యాదు చేశారు. ఒంగోలులో ఇళ్ల స్థలాల కోసం తన బంధువైన బాలినేని శ్రీనివాసరెడ్డి డిమాండ్ మేరకు 210 కోట్లు రిలీజ్ చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జిల్లాలో ఎస్సీ,ఎస్టీ రిలీఫ్ ఫండ్ 2:50కోటి రూపాయలు కావాలని నాలుగు నెలల క్రితం జిల్లా కలెక్టర్ లేఖ రాసిన రూపాయి కూడా నేటికీ విడుదల చేయలేదన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి, సాంఘిక సంక్షేమం మంత్రి మేరుగ నాగార్జున, జిల్లాకు చెందిన దళిత మంత్రిగా ఆదిమూలపు సురేష్‌లు ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్ విడుదల చేయించుకోలేకపోవడం వివక్షతకు నిదర్శనమన్నారు. అలాగే ఒంగోలులో 25 నెలల క్రితం హత్యకు గురైన కోడూరి శాంతి అను మాదిగ మహిళ హత్య కేసులో ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఎంప్లాయ్మెంట్ ఇవ్వకుండా కలెక్టర్ కొర్రీలు వేస్తూనే ఉన్నారన్నారు. మొక్కుబడిగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ సమావేశాలు జరపటం తప్ప ఉద్యోగాలు ఇళ్ల స్థలాలు భూములు బాధితులకు ఇవ్వటం లేదన్నారు. సుమారు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ ఫండ్స్ ఐదు కోట్ల వరకు బాధితులకు ఇవ్వవలసిందన్నారు. ఇళ్ల స్థలాల కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ నీ డిమాండ్ చేసి 210 కోట్లు ఒంగోలు ఎమ్మెల్యే తెచ్చినట్లే జిల్లా ఎస్సీ ఎస్టీ బాధితులకు రావలసిన రిలీఫ్ ఫండ్ ఐదు కోట్ల రూపాయలు కూడా జిల్లాకు తెప్పించాలని దళిత మంత్రులైన మెరుగు నాగార్జున ఆదిమూలపు సురేష్ లు తెప్పించాలని దళిత నేత నీలం నాగేంద్రరావు మంత్రి ఆది మూలపు సురేష్ ను డిమాండ్ చేశారు. మంత్రిని కలిసిన వారిలో దళిత సంఘాల జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు జాన్ రాజు పల్లి ఆంజనేయులు దారా అంజయ్య కాకుమాను రవి కలిశారు.

# బీసీలకు పుట్టినిల్లు తెలుగుదేశం

### తెదేపాతోనే బీసీల అభివృద్ధి జయహో బీసీ సదస్సులో నేతలు



పర్చూరు, మేజర్‌న్యూస్: బీసీలకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు అని, బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని బీసీ నేతలు పేర్కొన్నారు. బుధవారం పర్చూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కారంచేడు, పర్చూరు, చిన్నగంజాం మండలాల జయహో బీసీ సదస్సు మాజీ జడ్పిటిసి, బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుంజి వెంకట రావు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీలకు ఆర్థిక రాజకీయ తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైందన్నారు. బీసీల అభ్యున్నతికి నాడు ఎన్టీఆర్ నేడు చంద్రబాబు చేస్తున్న కృషి మరువలేనిది అన్నారు. బీసీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం నమ్మకద్రోహం చేసిందన్నారు. ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 24శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ 10శాతానికి కుదించి రాజకీయంగా రాజ్యాంగ పదవులను రద్దు చేశారని మండిపడ్డారు. మూడు వేలకు పైగా బీసీ సోదరులు ఈ ప్రభుత్వంలో దాడు లకు గురయ్యారని, ప్రతిపక్ష తెలుగుదేశంపార్టీకి చెందిన 75 మందికి పైగా బీసీ నాయకులపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి మానసిక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. బీసీ సబ్ ప్లాన్ కోసం టిడిపి ప్రభుత్వం 36,475 కోట్లు ఖర్చు చేసిందని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 76,750 కోట్ల నిధులను దారి మళ్లించిందని పేర్కొన్నారు. 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను కబ్జా చేసి బీసీలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. 16 యూనివర్సిటీల పదవుల్లో 9 మందికి టిడిపి ప్రభుత్వంలో బీసీలకు ఇస్తే ఇప్పుడు ఒకరికి మాత్రమే వైసిపి ఇచ్చిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలకు స్కాలర్షిప్లు ఎన్టీఆర్ విదేశీ విద్య ఆదరణ పథకం బిసి కార్పొరేషన్ నిధులు చంద్రన్న పెళ్లి కానుక తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ పథకం ఏపీ స్టడీ సర్కిల్ పథకాలను అమలు చేసిందన్నారు. దీని ద్వారా లక్షలాదిమంది బీసీలకు భరోసా అందించింది అన్నారు. బీసీల భవిష్యత్తుకు బీసీ రక్షణ చట్టాన్ని తీసుకొచ్చేందుకు చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. బీసీల అభివృద్ధి లక్ష్యంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేసిందని రానున్నకాలంలో బీసీలకు అండగా తెలుగుదేశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఉషారాణి, బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోడూరి శేష బ్రహ్మ చారి, పర్చూరు నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు శివరాత్రి శ్రీనివాస రావు, శంషుద్దీన్, అగ్ని గుండాల కృష్ణ, కాసిం, బీసీ సెల్ నాయకులు శ్రీనివాసరావు, జగన్, ఏడుకొండలు రామాంజనేయులు, బాబులు, నాగమ ల్లేశ్వరరావు, బాలు, రాఘవ, సాంబయ్య, రాఘవయ్య, వెంకయ్య, శ్రీనివాసరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.











# జగనన్న పంపాడు.. ఆదరించండి

- కనిగిరిలో అత్యధిక మెజార్టీతో గెలిచి జగనన్నకు గిఫ్ట్‌గా ఇద్దాం
- సీటు ఇప్పించిన వాసన్నకు రుణపడి ఉంటా
- తొలిసారిగా కనిగిరి వచ్చిన ఇన్‌ఛార్జి దద్దాల నారాయణకు సాదర స్వాగతం
- భారీ ర్యాలీ, హారతులు పట్టిన మహిళలు, దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు

కనిగిరి, మేజర్‌న్యూస్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గంలో వైసీపి జెండా ఎగిరేలా ప్రతి ఒక్కరూ నా వెన్నంటి ఉండి తనను గెలిపించాలని వైసీపి కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ కోరారు. వైసీపి కనిగిరి నియోజకవర్గం ఇంఛార్జిగా నియమితులైన హనుమంతుని పాడు జడ్పిటీసి సభ్యులు దద్దాల నారాయణ తొలిసారిగా కనిగిరి వస్తున్న సందర్భంగా బుధవారం వైసీపి నాయకులు ఘన స్వాగతం పలికారు. మండలంలోని నందనమారెళ్ల గ్రామ బాలకోటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అక్కడ నుంచి ర్యాలీగా బయలు దేరి పట్టణంలోని చెక్ పోస్టు వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడ మహిళలు హారతులు పట్టి ఆశీర్వదించారు. అక్కడ నుండి బొడ్డు చావిడి వద్ద రామాలయంలో పూజలు చేశారు. నాజ్‌సెంటర్, సుగుణమ్మ హాస్పిటల్, వైఎస్సార్ రహదారి గుండా కపిల లాడ్జి మీదుగా పవిత్ర కల్యాణ మండపం చేరుకున్నారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలు బీసి కోటా కింద యువతను ప్రోత్సహించేందుకు జడ్పిటీసి అయిన తనను కనిగిరి వైసీపి ఇంఛార్జిగా నియమించినట్లు తెలిపారు. వైఎస్సార్ అంటే తనకు ఇష్టమని ఆయన ఫోటో జేబులో పెట్టుకొని తిరిగే వాడినని తెలిపారు. వైఎస్సాఆర్ ఆశయాల మేరకు కాంగ్రెస్‌లో ఉంటూ వైసీపి స్థాపించిన నాటి నుండి ఒక కార్యకర్తగా మిలో ఒకడిగా పనిచేస్తూ జడ్పిటీసీగా ఉన్న తనను వైసీపి ఇంఛార్జిగా నియమించిన సీఎం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ మూడు నావెన్నంటి ఉండి అన్ని మండలాల్లో వైసీపికి అత్యధిక మెజార్టీ వచ్చే దిశగా తనకు సహకరించాలని కోరారు. వైసీపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పధకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తిరిగి మరలా ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పశ్చిమ ప్రాంత వరప్రసాదిని వెలిగొండ ప్రాజెక్టు రెండో టన్నెల్ కూడా పూర్తి అయ్యిందని వచ్చే నెలలో సీఎం ప్రారంభిస్తారని చెప్పారు. తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. వైసీపి జిల్లా అధ్యక్షులు జంకే వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఇంచార్జీలలో మార్పులో భాగంగా యువకుడు విద్యావంతుడు, సేవా దృక్పథం కలిగిన దద్దాల నారాయణను ఇంఛార్జిగా నియమించినట్లు తెలిపారు. కనిగిరి గడ్డ వైసీపి అడ్డా అని చెప్పారు.

సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను తూచా తప్పకుండా అమలు చేసారని తెలిపారు. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వెలిగొండ ప్రాజెక్టు పనులు మొదలు పెడితే తనయుడు వైఎస్ జగన్ పూర్తి చేసారని చెప్పారు.అన్ని వర్గాల ప్రజలకు నవరత్నాల ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేసి పేదల హృదయాల్లో నిలిచిపోయారని పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి బలపరచిన దద్దాల నారాయణను ఆశీర్వదించాలని కోరారు. జడ్పిటీసీలు గుంటక తిరుపతిరెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, పిడిసిసి బ్యాంకు చైర్మన్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మనలో ఒకడిగా ఉన్న దద్దల నారాయణను ఇంఛార్జిగా సీఎం నియమించారని ప్రతి ఒక్కరూ అక్కున చేర్చుకొని సహకరించాలన్నారు. అందరం ఐక్యతగా ఉండి విభేదాలు విడనాడి వైసీపి విజయానికి పాటుపడాలని కోరారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు కట్టుబడి వైసీపి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో జడ్పిటీసి మేకల శ్రీనివాస్, లక్ష్మీకాంతం, పీసీపల్లి ఎంపిపి జఫాన్యా, మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ వై.సరిత, వైస్ ఎంపిపి డి.ప్రతాప్‌రెడ్డి, నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డి, చింతం శ్రీనివాస్, పి.మల్లిఖార్జున రెడ్డి,చోడా రవి, సిద్దు వెంకటరెడ్డి, కల్లూరి రామిరెడ్డి, మూలే మాలకొండారెడ్డి, దంతులూరి కరుణాకర్ ,ముత్యాల నారాయణరెడ్డి, కౌన్సిలర్లు డి రాజీవ్, సతీష్, పెన్నా ఏడుకొండలు, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, ఓకే రెడ్డి, రామన తిరుపతిరెడ్డి, గొబ్బిళ్ళ శ్రీనివాస్, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, దాసరి మురళి, తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### పరేడ్ రిహార్సల్స్, సన్నాహక ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ మలిక గర్గ్




ఒంగోలు, మేజర్‌న్యూస్: 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఒంగోలులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు పోలీస్ బలగాలు, హోమ్ గార్డ్, ఎన్‌సీసీ విభాగాలు నుండి 6 ప్లాటూన్‌లు నిర్వహించిన పరేడ్ రిహార్సల్ ను, సన్నాహక కార్యకలాపాలను ఎస్పీ ప్రత్యక్షంగా పరిశీలించారు. ముందుగా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకం ఎగుర వేశారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి పోలీసు బలగాల పరేడ్‌ను కూడా పరిశీలించి కవాత్‌ను ఎటువంటి అవాంతరాలు, దోషరహితం లేకుండా నిర్వహించేందుకు కొన్ని సూచనలు, మెళుకువలు సూచించారు. అనంతరం అతిధుల గ్యాలరీలు, పౌరుల గ్యాలరీ, స్టాల్స్, శకటాల ప్రదర్శన ప్రాంతాలను పరిశీలించారు. రిపబ్లిక్ డే వేడుకలకు అతిథులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరు కానున్నందున అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, మంచినీటి సదుపాయం, రవాణా, పార్కింగ్ సౌకర్యాలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచ లను తెలియ చేశారు. రిపబ్లిక్ డే మార్చ్ పాస్ట్ పరేడ్ ద్వారా ప్రకాశం పోలీస్



ఖ్యాతిని, దేశ ఉన్నతిని చాటేలా నిర్వహించా లని, పెరేడ్ బృందాలు ఒకరితో ఒకరితో సన్నిహితంగా సమన్వయం పాటిస్తూ రెట్టించిన ఉత్సాహంతో అద్భుత కవాతు ప్రదర్శన చేయాలని ఎస్పీసూచించారు. పలు ప్రభుత్వ శాఖల అధికా రులతో సమన్వయంగా వ్యవహరిస్తూ జనవరి 26న జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.ఎస్పీవెంట అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె. నాగేశ్వర రావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, డిఎస్‌బి బి.మరియా దాసు, ఏఆర్ డిఎస్పీ వెంకటేశ్వరరావు, ఐసీసీఆర్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, ఆర్‌ఐలు శ్రీహరి రెడ్డి, సీతారామ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ గెలుపుకు సమిష్టిగా పనిచేయాలి: దామచర్ల సత్య



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 2024లో అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయుటకు కార్యకర్తలు సిద్ధం కావాలి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య పిలుపునిచ్చాడు. బుధవారం మండల పరిధిలోని జరుగుమల్లి మండలంలో 10 గ్రామాల్లో విసుగుతంగా గ్రామాల్లో ఉన్న ప్రతి కార్యకర్త నాయకులను కలిసి రాబోయే ఎన్నికల దృష్టిలో పెట్టుకొని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంకణం కట్టేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని దామచర్ల సత్య పేర్కొన్నారు. కార్యకర్తలు ఐకమత్యంతో చిన్నపాటి సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తప్ప విభేదాలు లేకుండా పార్టీకి బలోపేతం చేయుటకు పట్టుదలతో కృషితో పని చేయాలని ఆయనే సందర్భంగా కార్యకర్తలకు ఉద్దేశించి మాట్లాడారు. 2024 అసెంబ్లీ ఎన్నికలు పెట్టుకుని ప్రతి కార్యకర్త ఓటర్లను జాగ్రత్తగా ఓటును పార్టీ గుర్తుకు వేసే విధంగా చంద్రన్న సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కల్పించి తెలుగుదేశం పార్టీ గెలిపించేందుకు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, తెలుగుదేశం పార్టీ ఆయా గ్రామాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## నిత్యం అందుబాటులో ఉంటా....

- ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతా
- వారాల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తా
- భారీ ర్యాలీలో నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్





త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మీ అంటేనే నేను ఉంటా మీ సమస్యను పరిష్కరిస్తారని యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్ర శేఖర్ అన్నారు. బుధవారం ఆత్మీయ సమావేశం కు ఇచ్చేయు సందర్భముగా మండలంలోని వివిధ గ్రామాల కార్యకర్తలు నాయకులు భారీగా ఘన స్వాగ తం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం త్రిపురాంతకంలోని గుంటూరు రోడ్డు నందు గల పెట్రోల్ పంపు వద్ద నుండి భారీగా ర్యాలీ ఏర్పాటు చేసి కార్యకర్తల జన సందోహం మధ్య భారీగా డిజె సౌండ్లతో బాణా సంచాలతో కార్యకర్తల కేరింతలతో ర్యాలీ ఉవ్వెత్తున ఎగసిపడింది. బస్టాండు కూడలిలో గల డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక త్రిపురాంతకేశ్వర స్వామి దేవాలయ సమీపమున ఏర్పాటు చేసినటువంటి సభా ప్రాంగణ మునకు భారీగా ర్యాలీ బయలుదేరి సభ ప్రాంగము నకు చేరుకోవడం జరిగింది. ఈ ర్యాలీ సుమారు మూడు కిలోమీటర్ల మేర భారీగా నిర్వహించడంతో కార్యకర్తలు భారీగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక వైశ్య సత్రమునందుగల సమావేశ మందిరం నందు కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం మండల వైసీపీ కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.

**మీలో ఒకటి నవ్వుతా... సమస్యలను పరిష్కరిస్తా..**

నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ముఖ్యంగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నదని నేను ఈ నియోజకవర్గానికి సమన్వయకర్తగా నియమించక మునిపే ఈ నియోజకవర్గ సమస్యలపై క్షుణ్ణంగా అధ్యయనం చేయడం జరిగిందని అందులో భాగంగానే ఈ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వ స్థాయిలో మరియు ఇతర మార్గాల ద్వారా ఏ విధంగా ఈ సమస్యను పరిష్కరించాలో కొన్నిపరిష్కార మార్గాలను సైతం తెలుసుకోవడం జరిగిందని ఈ సమస్యను నా సమస్యగా గుర్తించి మీలో ఒకడిగా ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ముఖ్యంగా మంచినీటి సమస్య తీరుటకు మనకు గొప్ప శుభవార్త నిన్ననే వెలువడిందని వెలుగొండ ప్రాజెక్టు రెండవ టన్నెలు సైతం పూర్తి కావడం జరిగిందని త్వరలోనే వచ్చే సీజన్లో కృష్ణ నదిలో నీరు వచ్చిన వెంటనే ఈ టన్నెల్ ద్వారా వెలుగొండ ప్రాజెక్టుకు మంచినీరు విడుదల చేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటిసి మాకం జాన్‌పాల్, ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, ఏఎంసీ చైర్మన్ సింగారెడ్డి నాగమణి, పోల్‌రెడ్డి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వెంకటలక్ష్మి, మండల సచివాలయ కన్వీనర్ చల్ల ఎల్లారెడ్డి, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు భవనం కాశిరెడ్డి, మండల సీనియర్ నాయకుడు ఆళ్ల ఆంజనేయ రెడ్డి, పిచ్చయ్య, ఆళ్ల కృష్ణారెడ్డి, దేవుండ్ల సురేష్, అన్ని గ్రామాల సర్పంచులు సచివాలయ కన్వీనర్లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీగా హాజరై సభను జయప్రదం చేశారు.

## దద్దాల నారాయణ యాదవ్ పరిచయ వేదికలో వైసిపి నాయకులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరిలో నూతనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పరిచయ కార్యక్రమానికి హనుమం తుని పాడు మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యక్కటి శ్రీనివాసులు రెడ్డి సర్పంచి కత్తి రాజారావు, వేశపోగు గురు ప్రసాద్, కొండారెడ్డిపల్లి సర్పంచ్ కలుకూరి దేవ కరుణమ్మ, చిన్న, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు, నాయ కులు, అభిమానులు పాల్గొన్నారు. నందన మారెళ్ళ కొండపై వెలసిన శివుడికి పూజలు నిర్వహించి అనంతరం ర్యాలీగా బయలుదేరి చెక్ పోస్ట్ దగ్గర వైయస్సార్ బొమ్మకు నివాళులర్పించారు. అనంతరం ఒంగోలు బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం బొడ్డు సావిడి మీదుగా ఎమ్మెస్సా ర్ రోడ్డు నుంచి వైయస్సార్ రోడ్డు మీదుగా బాబు జగజీవన్ రావు విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్ అండ్ బి బంగ్లా దగ్గర ఉన్న నాలుగు బొమ్మలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పవిత్ర కళ్యాణ మండపంలో మీటింగ్ నిర్వహించారు.

## జంకెను కలిసిన మాగుంట రాఘవరెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని వై.యస్. ఆర్.సి.పి జిల్లా అధ్యక్షులు, మార్కాపురం మాజీ శాసన సభ్యులు జంకే వెంకట రెడ్డి నివాసంలో జంకే వెంకట రెడ్డిని యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి ఆడపిల్ల అవసరం వారితో ఆనందం



రేపల్లె, మేజర్‌న్యూస్: సమాజంలో ప్రతి గృహానికి ఆడపిల్ల ఎంతో అవసరం అని వారి చిరునవ్వే ఆ కుటుంబానికి ఆనందదాయకం అని చైల్డ్ రైట్స్ అడ్వకసి పౌండేషన్ క్రాఫ్ ప్రోగ్రాం మేనేజర్ యన్. శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాప్ అద్వర్యం లో గ్రామ బాలల రక్షణ కమిటీ, బాలల పంచాయతీ అధ్యక్షతన తుమ్మల, పోటుమేరక, పిరాట్లలంక చోడాయపాలెం, నల్లూరిపాలెం, కారుమూరు, పెనుమూడి, విశ్వేశ్వరం గ్రామాలలో గ్రామానికి 50 మంది చొప్పున మొత్తం 400 మందికి బాలికల సమస్యల గురించి, వారి సామాజిక హక్కుల గురించి, విద్య, ఆరోగ్యం గురించి పబ్లిక్ వారికీ అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి 1000 మంది పురుషులకు స్త్రీలు 943 మాత్రమే ఉన్నారని, స్త్రీ నిష్పత్తి తగ్గిపోతుంది అని ఆ సంఖ్యను పెంచాలంటే ఆడ పిల్లలను బ్రతకనిదాం, పుట్టనిదాం అని అలాగే వారు గ్రామా స్థాయి లో ఎలాంటి సమస్యలు ఎదుర్కుంటున్నారో వాటిని పరిష్కరిదాం అని చెప్పారు. అలాగే చిన్న వయసులో బాల్య వివాహం చేస్తున్నారని దాని వల్ల ఆ ఆడపిల్ల చాల రకాల అనారోగ్య సమస్యలు ఎదుర్కుంటున్నారని, కాబట్టి బాల్య వివాహాలు చేయకుండా ఆపాలని చెప్పారు. ఎవరైనా బాల్య వివాహం చేస్తే రెండు సంసరాలు జైలు శిక్ష, లక్ష వరకు జరిమానా విధిస్తారని చెప్పారు. జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని తుమ్మల నిర్మల నగర్ ప్రైమరీ పాఠశాల హెడ్ మాస్టర్ నాంచారయ్య పాల్గొని మాట్లాడుతూ బాలికలు ఈ రోజు అన్ని రంగాలలో ముందున్నారని వారిని చదివిస్తే మన గ్రామం, రాష్ట్రం, దేశం బాగుపడుతుందని అన్నారు. అలాగే తన చిన్న వయసులో ఉన్నపుడు తన తల్లి ఎదుర్కొన సమస్యలు గురించి వివరించారు. జాతీయ బాలికల దినోత్సవం పోస్టర్ ను ఆ గ్రామ పెద్దలు అయిన వెంకటేశ్వరులు, జాలయ్య ఏడుకొండలు పాపమ్మ, మరియమ్మ ప్రేమమ్, ప్రసాద్ పిరాట్లక పంచాయత్ సెక్రటరీ టి. రత్న కిశోర్ చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో బాలికల తల్లి దండ్రులు, బాలికలు పెద్దలు, అంగన్వాడీ వర్కర్స్, మహిళా సంరక్షణ కార్యదర్శులు చైల్డ్ రైట్స్ ఆడ్వకసీ ఫౌండేషన్ కాప్ మోనిటరింగ్ అండ్ ఎవల్యూషన్ కోఆర్డినేటర్ పి. లక్ష్మి ప్రసన్న, స్పాన్సర్ షిప్ ఆఫీసర్ బి. నళిని, ఏ యస్. ఓ సైనీ, క్లస్టర్ ఫీల్డ్ కోఆర్డినేటర్ రత్న ఏంజెల్ తదితరులు పాల్గొన్నారు.

## బూచేపల్లి శివన్నను కలిసిన సంఘాల ప్రజలు



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని వర్ణాల అన్ని కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు బూచేపల్లి అభిమానులు బుధవారం బూచేపల్లి శివప్రసాద్ రెడ్డినీ కలవడానికి కురిచేడు నుండి ద్విచక్ర వాహనాల ద్వారా స్వచ్ఛందంగా వెళ్లారు. వైఎస్ఆర్సిపి పార్టీ దర్శి నియోజకవర్గానికి మాజీ శాసనసభ్యుడు శివప్రసాద్ రెడ్డిని ఇన్చార్జిగా నియమించిన నాటి నుండి నేటి వరకు స్వచ్ఛందంగా ఏ కుల సంఘ నాయకులు వారి వారి కులాల వారితో స్వచ్ఛందంగా వెళ్లి కలుస్తున్నారు. నియోజకవర్గానికి తిరిగి ఇంచార్జిగా నియమించబడినందుకు ఎంతో ఆనందంగా ఉత్సాహంగా ఆయనను కలిసి మీ కుటుంబానికి మేమున్నాము. మీ సహాయ సహకారాలు భవిష్యత్తులో ఎల్లప్పుడూ మాకు ఉండాలని తెలుపుతున్నారు. దర్శి నియోజకవర్గంలో స్థానికత ఏర్పాటు చేసుకున్న నాటి నుండి అందుబాటులో ఉంటున్న బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మీ నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు ప్రజలు కలిసి వారి సమస్యలను వారి గ్రామ అభివృద్ధికి కావాల్సిన విషయాలను బూచేపల్లి శివప్రసాద్ ముందు వివరిస్తూ తిరిగి 2024లో జరిగే ఎన్నికల్లో మీరు ఎమ్మెల్యేగా అభ్యర్థిగా నిల్చోవాలని మీ అవసరం ఈ నియోజకవర్గానికి ఉందని పిలిస్తే పలికే కుటుంబం మీది అని మేమున్నామంటూ సమస్యలను ముందుండి పరిష్కరించే తత్వం బూచేపల్లి కుటుంబం ఉందని అలాంటి బూచేపల్లి కుటుంబం దర్శి ప్రజలకు అవసరమని మీరు దరిశిలో స్థానికంగా ఉండటం చాలా సంతోషకరమని అన్నారు. ఎన్నడూ లేని విధంగా కురిచేడు మండలం నుంచి కాసిం డీలర్ నాయకత్వంలో ముస్లిం సోదరులు ఏకపక్షంగా కదిలి బూచేపల్లిని కలవటం శుభ సూచికంగా భావిస్తున్నారు. అనుగొండ నారాయణ నాయకత్వంలో వాల్మీకి సోదరులు కూడా స్వచ్ఛందంగా వెళ్లి బూచేపల్లి కుటుంబాన్ని కలిశారు. ఈ మధ్యకాలంలో శ్రీను యాదవ్ నాయకత్వంలో కురిచేడు మండల యాదవ సోదరులు కూడా బూచేపల్లి కుటుంబాన్ని కలిశారు. మండలంలో ఉండు వర్గాలుగా విడిపోయి ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఏకమై బూచేపల్లికి ఏకగ్రీవంగా సహకరిస్తామని చెప్పటం రాబోయే ఎన్నికల్లో బూచేపల్లి గెలుపుకు శుభ సూచికంగా చెప్పవచ్చు అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మాజీ మంత్రి రాజా పాదయాత్రకు సంఘీభావం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెనాలి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న పాదయాత్రకు వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నాయకులు తమ సంఘీభావం తెలియజేశారు. బుధవారం ఆయనతోపాటు పాదయాత్రలో వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బిసి సెల్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు సంఘీభావం ప్రకటించి పాదయాత్రలో పాల్గొన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాదయాత్ర దిగ్విజయంగా జరిగి తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆకాంక్షించారు.ఆయనతోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యక ర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఐటీడీపి జానీ బాషా జన్మదిన వేడుకలు



కర్లపాలెం, మేజర్ న్యూస్.బాపట్ల నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఐటీడీపీ జనరల్ సెక్రెటరీ షేక్ జానీ బాషా పుట్టిన రోజు వేడుకలు కర్లపాలెం గమేక్షన్ మిల్ సెంటర్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన జానిభాషాకు కర్లపాలెం జడ్పీటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజీ, కర్లపాలెం వైస్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మ ద్ భాషా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ కరిమల్లా, చంద్రశేఖర్ రెడ్డి,షేక్ అజీమ్ బాబు,షేక్ మస్తాన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ బాలికా దినోత్సవం అత్యంత మనోహరంగా, శోభాయమానంగా నిర్వహించారు.విద్యార్థినులు చక్కని అభినయంతో ఆటపాటలతో సందడి చేశారు. నాటికలు, స్కిట్స్, కథనాలతో సత్తా చూపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ప్రధానోపాధ్యాయులు పి.రామారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందుకు నడవాలనీ, అవకాశాలు చక్కగా వినియోగించుకొని మంచి స్థాయిలో నిలవాలని సూచించారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి వెంకారెడ్డి మాట్లాడుతూ బాలికలకు గల అవకాశాలు



గురించి వివరించి,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితవు పలికారు. పలువురు ఉపాధ్యాయులు ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సభకు గణిత ఉపాధ్యాయిని స్వాగతం పలుకగా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు పాల్గొన్నారు.

# డాక్టరేట్‌కు ఎంపికైన బియస్ నారాయణరెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గత ఆరు నెలల ముందు ఆన్ లైన్ ద్వారా నైజీరియా దేశానికి చెందిన సమారిటన్ థియో లాజికల్ సెమినార్ ఐఎన్‌సి, మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టరేట్ ఎంపికకోసం ఇంటర్వ్యూ నిర్వహించారని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు తెలిపారు. బుధవారం గౌరవ డాక్టరేట్ ఆన్‌లైన్ ద్వారా అందిస్తున్నామని డాక్టర్ చక్రవర్తి తెలిపారాన్నారు. మరెన్నో సేవలు ప్రజలకు ఉపయోగ పడే సేవా కార్యక్రమాలు ఎల్లప్పుడూ ప్రజలకు అనుకూలంగా ముందుండి సేవ చేస్తూ ప్రజలతో మమేకమై తలలో నాలుకలా మెదులుతూ ఎవరు పిలిచినా కాదు లేదు



అనకుండా కలగలుపుకొని వెళుతున్నటువంటి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకునికి నైజీరియా దేశానికి చెందిన సమారిటన్ థియో లాజికల్ సెమినార్ ఐఎన్‌సి, మనం ఫౌండేషన్ వారి సహకారంతో హెచ్‌ఆర్‌ఈ ఆర్చ్ బిషప్ అంబ్ ప్రొఫెసర్ డాక్టర్ అడే హెరాల్డ్ పిహెచ్‌డి వ్యవస్థాపకులు ఛాన్సలర్ గుడ్ సమారిటన్ థియో లాజికల్ సెమినార్ లిమిటెడ్ వారు డాక్టరేట్‌కు ఆన్ లైన్ ద్వారా ఎంపిక చేశారన్నారు. ప్రొద్దుటూరుకు చెందిన మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులైన డాక్టర్ చక్రవర్తికి, నైజీరియా దేశం వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులు తెలిపారు.

# మాగుంట రాఘవ రెడ్డిని కలిసిన డాక్టర్ కందుల గౌతమ్ నాగిరెడ్డి

మార్కాపురం, మేజర్‌న్యూస్: పశ్చిమ ప్రకాశం పర్యటనలో ఉన్న మాగుంట రాఘవ రెడ్డిని డాక్టర్ కందుల గౌతమ్ నాగిరెడ్డి మార్కా పురం నందు కలవటం జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలు పార్ల మెంట్ పరిధిలో ఉన్న అసెంబ్లీ సెగ్మెంట్స్ గురించి గౌతమ్ నాగిరెడ్డి అభిప్రాయాలు తెలుసు కున్న రాఘవ రెడ్డి, సమకాలీన రాజకీయాల గురించి, భవిష్యత్ రాజకీయ కార్యాచరణ గురించి కూలంకషంగా చర్చించుకున్నారు.



# సబ్‌కలెక్టర్ విద్యాధరిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి ని తెలుగుదేశంపార్టీ కందుకూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి



నాగేశ్వరరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కందుకూరు సబ్‌కలెక్టర్‌గా విద్యాధరి నిమితులైన తరువాత తొలిసారిగ నాగేశ్వరరావు కలిసి ఆమెకు పుష్పగుచ్ఛంఅందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఇతర నాయకులు నాగేశ్వరరావు వెంట ఉన్నారు.

# ఆడుదాం ఆంధ్ర క్రీడలు ప్రారంభం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని ముళ్లపాడు రహదారిలోని ఆదర్శ్ బీఈడీ కళాశాల యందు నేటి నుంచి నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాల పోటీలను ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా గిద్దలూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్డి రామకృష్ణారావు హాజరై ప్రారంభించి తొలుత క్రీడా కారులతో కరచాలనం చేస్తూ క్రీడాకారులచే ఆడుదాం ఆంధ్ర ప్రతిజ్ఞ భూనీ తదుపరి మాట్లడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రముఖ్య మంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా శ్రీకారం చుట్టిన ఆడుదాం ఆంధ్ర అనే ఐదు




రకాల పోటీలు బ్యాడ్మింటన్, క్రికెట్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను శ్రీకారం చుట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా క్రీడాకారులను ప్రోత్సహించి క్రీడాకారుల్లో దాగిన ప్రతిభను వెలికితీసేందుకు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు దోహదపడతాయి. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల మంచి స్నేహభావం పెంపొందుతుందన్నారు. ఈక్రీడా పోటీలు ఈనెల 24 నుండి 30వ తేది వరకు వారం రోజుల పాటు జరుగును. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ రామకృష్ణయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు హేమాలత, మస్తాన్ వలి, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సెర్ప్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## ఇంచార్జ్ హనిమి రెడ్డి కి వినతిపత్రం అందించిన సెర్ప్ ఉద్యోగులు

అద్దంకి, మేజర్ న్యూస్: సెర్ప్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వెలుగు ఏపిఎం, సీసీలు కలసి అద్దంకి నియోజకవర్గ వైఎస్‌ఆర్సిపి ఇన్చార్జ్ హనిమి రెడ్డికి వినతిపత్రం అందించారు. సెర్ప్ ఉద్యోగుల ప్రధాన సమస్యలైన సెర్ప్ సంస్థ ను ప్రభుత్వ సంస్థగా గుర్తించి అందులో పని చేస్తున్న ఉద్యోగులకు కేడర్ ఫిక్స్ చేయాలని, కేడర్ ఫిక్స్ చెస్తూ పేస్కేల్ అమలు చేయాలని, సర్వీస్ రెగ్యులర్ చేయాలని



కోరారు. ప్రస్తుతం ఉన్నటువంటి ఈపిఎఫ్ సీలింగ్ విధానం తీసివేసి మూల వేతనంపై నూరు శాతం ఈపీఎఫ్ ను అమలు చేయాలన్నారు. అర్హులైన ఉద్యోగులందరికీ ప్రమోషన్లు కల్పించాలని ఈఆర్పీలో కారుణ్య నియామకాలు జరిపి మరణించిన కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. అదేవిధంగా సిబ్బంది యొక్క పదవీ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న గ్రాట్యుటి 16 లక్షలు మరియు హెచ్‌ఆర్‌ఏ జీవోను ఆర్పీ ఉద్యోగులకు అమలు చేయాలని కోరారు. తాము ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని వారు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో నియోజకవర్గంలోని ఆయా మండలాల ఏపీఎంలు, సిబ్బంది ఉన్నారు.

# గుడ్లూరు సిఐగా బివివి సుబ్బారావు

గుడ్లూరు, మేజర్‌న్యూస్: గుడ్లూరు సర్కిల్ సిఐగా బీ వి వి సుబ్బారావు బుధవారం గుడ్లూరు పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సుబ్బారావు నెల్లూరకు బదిలీ అయిన తరువాత వివి సుబ్బారావును గుడ్లూరు సిఐగానియమించారు. ఈసందర్భంగా సిఐకు సర్కిల్‌పరిధిలోని ఎస్సైలు,స్టేషన్‌సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# జగనన్న ఆరోగ్య సురక్ష పేజ్-2 వైద్య శిబిరం ప్రారంభం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: బుధవారం గిద్దలూరు నగర పంచాయతీ ఏబీయమ్ పాలెం పరిధిలోని ఎంఆర్ సీ కార్యాలయ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ టూ ఉచిత వైద్య శిబిరం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గిద్దలూరు నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్‌డి రామకృష్ణ హాజరై ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి సందర్శించి ప్రసంగిస్తూ ప్రతి గడపలో ఆరోగ్యం ఆనందం జగనన్న ఆరోగ్య



సురక్షతోనే సాధ్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడి లేనివిధంగా పేదల ఆరోగ్య పరిరక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించింది. దీనిలో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి నాంది జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు జోరుగా నిర్వహిస్తూ శిబిరాల్లో ప్రజలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా పూర్తిగా ఉచిత వైద్య సేవలు అందించి వైద్యులు సూచించిన మందులను ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తుంది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు వైస్ చైర్మన్లు కాతా దీపిక, గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ వై.రామకృష్ణయ్య, కోట గడ్డ, నంద్యాల రోడ్డు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యశాల వైద్యులు షరీఫ్, భార్గవ్ రెడ్డి వార్డు కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యను అందిపుచ్చుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: సాంకేతిక విద్యను అందిపుచ్చుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ ఎస్‌ఎంసి చైర్మన్ గోపిశెట్టి బాల చెన్నారావు తెలియజేశారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబులను




బుధవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి పట్టుదలతో చక్కగా చదివి ఉన్నత స్థానాలను అలంకరించాలని సూచించారు. తల్లిదండ్రుల కష్టం వృథా కాకుండా ప్రయోజకులై సొంత ఊరికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ట్యాబులను విద్యతర అవసరాలకు వినియోగించి భవిష్యత్తును నాశనం చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.తల్లిదండ్రులు విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ తప్పుదోవ పట్టకుండా జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వివి రమణయ్య, అధ్యాపకులు కిషోర్, వకులా దేవి, రవి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ప్రోత్సహం కోసం ఆడుదాం ఆంధ్ర -ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్: గ్రామీణప్రాంతల్లో ప్రతిభ ఉండి సరైన అవకాశాలు లేని క్రీడాకారులను గుర్తించివారికి ప్రోత్సహం అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం బాలుర ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో నియోజకవర్గం స్థాయిలో ఆడుదాం ఆంధ్రను ఎమ్మెల్యేమహీధర్‌రెడ్డి ప్రారంభించారు.ఐదు విభాగాల్లో జరిగిన పోటీలలో క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడాకారులను ఎమ్మెల్యేపరిచయం చేసుకొని సూచనలు చేశారు. మంచిగా క్రీడానైపుణ్యాలను ప్రదర్శించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌కమీషనర్ ఎస్ మనోహర్, స్థానికనాయకులు పాల్గొన్నారు.

# దుష్ప్రచారాలను నమ్మవద్దు

- బ్రహ్మాం చౌదరి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలో తెలుగుదేశం-జనసేన పార్టీ పొత్తులో భాగంగా ఇప్పటి వరకు ఉమ్మడిగా దర్శి నియోజకవర్గంలో ఎవరినీ అభ్యర్థిగా కానీ, ఇంచార్జిగా కానీ నియమించలేదు. వివిధ మాధ్యమాలలో వచ్చే అపోహలు, అసత్య ప్రచారాలు నమ్మవద్దని సమన్వయ కర్త నాదెండ్ల బ్రహ్మాం చౌదరి తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశానుసారం ఒక ప్రకటనలో దర్శి నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మాం చౌదరి తెలియజేశారు.

# టీడీపీ ఇంటిగ్రేటెడ్‌లో మార్నేని రామకృష్ణ

పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఇంటిగ్రేటెడ్ నెల్లూరులో జోన్ 4 శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐ టీడీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మార్నేని రామకృష్ణ, బొట్లగూడూరు ఐ టిడిపి కోఆర్డినేటర్ కోటపాటి రాము పాల్గొన్నారు. టిడిపి మ్యాప్‌లోని ఫ్యూచర్స్ పై రామకృష్ణ



వివరించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన తెలుగుదేశం పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించే ప్రతి అంశాన్ని క్యాడర్ అందిపుచ్చుకోవాలన్నారు. రాష్ట్రానికి విముక్తి కలిగించడం కోసం అందరూ కష్టపడి పని చేయాలన్నారు. ఓటర్ వెరిఫికేషన్, బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ, మన టిడిపి యాప్ లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నక్కా శ్రీను, బొట్ల గూడూరు ఐ టిడిపి కో ఆర్డినేటర్ కోటపాటి రాము, నల్లబోతుల నాగరాజు, జింకా మధు, పారాబత్తిన శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో చేరిన గోపాలపురం ఎస్సీ కాలనీ వాసులు

అద్దంకి, మేజర్ న్యూస్: మండలంలోని గోపాలపురం ఎస్సీ కాలనీకి చెందిన పది కుటుంబాలు తెలుగుదేశం పార్టీ నుంచి వైసీపీలో చేరారు. అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ



కండవాలు కప్పుకున్నారు. రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలుపరిచిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అద్దంకిలో వైసిపి జెండా ఎగరవేసేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల పార్టీ కన్వీనర్లు కాకాని రాధాకృష్ణమూర్తి, గుజ్జుల జగన్మోహన్ రెడ్డి, అవిశన ప్రభాకర్ రెడ్డి, ఎర్రిబోయిన తిరుపతయ్య, యర్రా చౌదరి బాబు, శ్రీనివాసరావు, లక్కెన బోయిన రవికుమార్, గుంజి కోటేశ్వరరావు, మోరసా సుబ్బారావు, చిరంజీవి, స్థానిక కార్యకర్తలు ఉన్నారు.

# వ్యవసాయ విద్యపై అవగాహన

దర్శి, మేజర్‌న్యూస్: దేశానికి వెన్ను ముఖ రైతు అని, వ్యవసాయంపై ప్రతి ఒక్కరు అవగాహనా కల్గివుండి మేలు జాతి వంగాడాలను రైతులకు అందించేందుకు ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని డాక్టర్ కె.శ్రీనివాసులు కోరారు. మండలంలోని రాజంపల్లిలో జాతీయ సేవ పథకం కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయ



కళాశాల బాపట్ల విద్యార్థులచే జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యవసాయ విద్యపై అవగాహనా కార్యక్రమం జరిగింది. బాలలకు వ్యవసాయ కోర్సు గురించి వివరణ ఇచ్చారు. బాలలు ఈ కార్యక్రమంలో ఆసక్తిగా పాల్గొన్నారు. ఎన్.ఎస్.ఎస్ పీ.ఓ. కే.శ్రీనివాస్ వ్యవసాయ విద్య గురించి వివరించారు.

# అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరేలా సంక్షేమ పథకాలు

అద్దంకి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరేలా సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ పానెం హనిమి రెడ్డి అన్నారు. మండలంలోని కొంగపాడు గ్రామంలో పల్లె పల్లెకు హనిమిరెడ్డి అన్న కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఆయనను స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. రాబోయే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే మరొకసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలన్నారు. అదేవిధంగా అద్దంకి నియోజకవర్గంలో తనను ఒక కుటుంబ సభ్యుడిగా భావించి వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజల మద్దతు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఇవ్వాలని,తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ



కార్యక్రమంలో వైకాపా అద్దంకి పట్టణ మరియు మండలాల పార్టీ కన్వీనర్లు, ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒలంపియాడ్ లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

అద్దంకి, మేజర్ న్యూస్: జాతీయ స్థాయిలో ఇటీవల జరిగిన ఒలంపియాడ్ లెవెల్ -2 నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ లో అద్దంకి శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఆమేరకు పట్టణంలోని బంగ్లా రోడ్డు నందు గల శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో అభినందన సభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రవీంద్రబాబు మాట్లాడుతూ ఇటీవల



నిర్వహించిన సెకండ్ లెవెల్ అసెస్మెంట్ టెస్టులో తమ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు 48 మంది జాతీయస్థాయిలో ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. వీరిలో ఏడవ తరగతి విద్యార్థి జ్ఞానేశ్వర్ సాయి, తొమ్మిదవ తరగతి విద్యార్థి సాయి సుజిత్, పదవ తరగతి విద్యార్థులు నిహిత, హాసిని లకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున నగదు బహుమతి మరియు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ పొందినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ అంజుమ్, సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీహరి, డీన్ కోటయ్య, ఏఓ నారాయణస్వామి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

# నరసింహారావుకు ఎంఎం కొండయ్య పరామర్శ

చీరాల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎంఎం కొండయ్య నాయకుడు వంగపాటి నరసింహారావు మాతృ వియోగం చెందిన విషయం తెలుసుకుని పరామర్శించారు. మండలంలోని తోటవారి పాలెం గ్రామానికి చెందిన బీసీ నాయకుడు నరసింహారావు తల్లిగారు అయిన సుబ్బలక్ష్మి మరణించిన విషయం తెలుసుకున్న ఎంఎం కొండయ్య బుధవారం నరసింహారావు నివాస గృహానికి చేరుకుని సుబ్బలక్ష్మి పార్థివ



దేహానికి పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. అనంతరం నరసింహారావును ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌతారపు జనార్దనరావు, విన్నకోట జగదీష్, హరిబాబు, పృధ్వి రామారావు, గోశాల శ్రీను, బోయిన శ్రీను, పులిపాటి శేఖర్, నర్రా తిరుపతయ్య, తిరుపతిరాయుడు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నా ఎస్సీలు నా ఎస్టీలు అని నట్టేట ముంచాడు

- ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన గన్నేపల్లె ఎస్సి కుటుంబాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో అర్ధవీడు మండలం, గన్నేపల్లె గ్రామానికి చెందిన గుడిపాటి వెంకటయ్య, గుడిపాటి యోహాను ఆధ్వర్యంలో ఎస్సి కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి గారు టీడీపీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నా ఎస్సీలు, నా ఎస్టీలు అని నట్టేట ముంచాడని నిత్యం ఎస్సి సోదరులపై చేస్తుంటే చోద్యం చూస్తూ దద్దమ్మ పాలన చేస్తున్నాడని, రాబోయే ఎన్నికల్లో ఎస్సిల ద్రోహి జగన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపిని వీడి టీడీపీలో చేరిన ఎస్సి సోదరులు బేతం రాజు, బాబు, అనిల్, మామిళ్ళ లక్ష్మయ్య, జుంజు ఏసురత్నం, గుడిపాటి చిన్న కాశయ్య, దారా యేసయ్య, మామిళ్ల రవి, బెజవాడ లక్ష్మయ్య, గుడిపాటి చిన్న రంగయ్య, పెద్ద గంగయ్య, బుజ్జి, చిన్న కాశయ్య, రమేష్, గుడిపాటి దేవయ్య, బేతం లక్ష్మయ్య, గుడిపాటి ప్రసంగి మరియు గన్నేపల్లి గ్రామ టీడీపీ నాయకులు గుడిపాటి చిరంజీవి, దూదేకుల బాషా, దూదేకుల కాశయ్య, మోధల వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు సూరే కిట్టయ్య, మండల టీడీపి నాయకుడు బియ్యాల నారాయణ, మండల క్లస్టర్ ఇంఛార్జ్ మారెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం పట్ల అవగాహన కల్గి ఉండాలి

చీరాల, మేజర్ న్యూస్: భారత పౌరులకు రాజ్యాంగంలో ఉన్న హక్కుల గుచించి పూర్తి అవగాహన కల్గి ఉండాలని దళిత బహుజన రిసోర్స్‌సెంటర్ డిబిఆర్‌సి ప్రోగ్రాం కో-ఆర్డి నేటర్ డాక్టర్ రమణమూర్తి అన్నారు. రిసోర్సు సెంట్ ఏరియా కో-ఆర్డినేటర్ వి భగవాన్ దాసు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కేజీబీవీలో రాజ్యాంగ ప్రవేశిక ముఖ్యాంశాలపై ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ రమణమూర్తి మాట్లాడుతూ రాజ్యాంగంలోని అంశాలను పౌరులందరూ స్పూర్తిగా తీసుకుని ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం డిబిఆర్‌సి రీజనల్ కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడు జి పూర్ణయ్య తదితరులు మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుజాత, శారద, ప్రమీల, జ్యోతిలత, సుశీల, శ్రీదేవి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాలికలను ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యం

బల్లికురవ, మేజర్‌న్యూస్: బాలికలను ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి తెలిపారు. బుధవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ ఎంవీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థినీలకు అవగాహన సదస్సు



నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికలలో జ్ఞానం పెంపొందించడం కోసం తమని తాము రక్షించుకోవడం,నైపుణ్యాలతో సాధికారత దిశగా నడిపించడం కోసం ఎప్పటికప్పుడు విభిన్న శైలిలో అవగాహన కనిపిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడో అక్కడ నిత్యం ఆడవారిపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పౌరసమాజం గళమెత్తి ఉద్యమిస్తూ వారికి అండగా నిలుస్తున్నా ఆశించిన లక్ష్యం అందుకోలేక పోతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంవి ఫౌండేషన్ డైరెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు బాల్య వివాహాలు చెయ్యకుండా బాలికలను విద్యకు ప్రోత్సహించి స్కూలుకు పంపించాలన్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి హైస్కూల్‌కి వచ్చే బాలికలకు సరైన బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా ప్రతినిధులు చొరవ చూపించి బస్సులు వేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాయక్, ఈవోపీఆర్డి సుమతి, సిడిపిఓ సుధా, ఎం.వి.ఫౌండేషన్ మండల బాధ్యులు హరిహర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ద్రోహి జగన్‌రెడ్డి

## - గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అరాచక పాలన చేస్తున్న జగన్ మహిళలకు ఇచ్చిన హామీలను మరిచి నాడు తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను రద్దు చేశాడని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి వైసీపీ సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో టీడీపీ ఇంచార్జ్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ నాడు పసుపు కుంకుమ ద్వారా చంద్రన్న పాలనలో కోటిమంది మహిళలు ఒక్కొక్కరు సమానంగా రూ. 20 వేలు లబ్దిపొందారు. జగన్ రెడ్డి పాలనలో ఒక్కొక్క మహిళ పొందిన లబ్ది రూ.15 వేలకు తగ్గిపోయింది. ఈ రకంగా 50 లక్షల మంది డ్వాక్రా మహిళలకు జగన్ రెడ్డి టోకరా వేశారు. నేడు రాష్ట్రంలో కోటీ 14 లక్షలమంది డ్వాక్రా మహిళలుంటే 79 లక్షలకే కుదించారు. ఈ రకంగా 35 లక్షలమందికి మొండిచేయి చూపారు. మద్యం రేట్లు మూడు రెట్లు పెంచి రూ.2 లక్షల విలువ గల నాసిరకం మద్యం అమ్మారు. భార్యా బిడ్డలు తినాల్సిన కష్టార్జితాన్ని మద్యం ద్వారా జగన్ రెడ్డి దోచుకుతింటున్నాడు. నాసిరకం మద్యంతో 35 లక్షలమంది ఆరోగ్యాలు నాశనం చేశాడు. అందులో 30 వేల మంది అకాల మృత్యువాత పడ్డారు. నాశిరకం మద్యం ద్వారా మహిళల మాంగల్యాలు మంటగలుపుతున్నాడు జగన్. జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4శాతం కాగా, ఏపీలో మాత్రం 96.2శాతం నమోదు కావడం మహిళా భద్రతలో జగన్ రెడ్డి డొల్లతనాన్ని తెలియజేస్తోంది. వైసీపీ పాలనలో 30,196 మంది మహిళలు, చిన్నారులు మిస్సయ్యారు. 2019తో పోలిస్తే 2021 మహిళల అదృశ్యం ఘటనలు 43.45శాతం, చిన్నారుల అదృశ్యం ఘటనలు 53.61శాతం పెరిగాయి. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన 57 నెలల్లో మహిళలపై 2 లక్షలకు పైగా నేరాలు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరిగే నేరాల్లో 3వ వంతు ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతున్నాయి. దిశా చట్టం ప్రచారార్భాటానికే పరిమితమైంది. మహిళలపై నేరాల పెరుగుదలకు జగన్ నాశిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ కూడా కారణాలుగా ఉన్నాయి. జాతీయ కుటుంబ,ఆరోగ్య సర్వే లెక్కల ప్రకారం రాష్ట్రంలో 15 నుంచి 19 ఏళ్ల మధ్య ఉన్న 12.6శాతం బాలికలు గర్భం దాల్చుతున్నారు. ఈ దారుణాల్లో దేశంలోనే ఏపీ మూడో స్థానంలో ఉంది. ఇండియా టుడే సర్వే ప్రకారం ఏపీలో 1,33,447మంది వ్యభిచారకూపంలో చిక్కుకున్నారు. ఈ అమానుషాల్లో ఏపీ దేశంలోనే రెండో స్థానంలో ఉంది. మహిళా సంక్షేమకోతల వల్లే ఈ స్థితి వచ్చింది. అయినా మహిళలను బాగు చేశాను, మహిళలను ఉద్ధరించాను అని జగన్మోహన్ రెడ్డి చెప్పుకోవడం మోసకారితనమేనని రాబోయే ఎన్నికల్లో మహిళా శక్తి ముందు వైసీపీ ప్రభుత్వం భస్మమ్ అవ్వటం తథ్యమన్నారు.

## కర్పూర ఠాగూర్ సేవలు మరువలేనివి

కనిగిరి, మేజర్‌న్యూస్: బీహార్ మాజీ ముఖ్యమంత్రి దివంగత కర్పూర ఠాగూర్ సేవలు మరువ లేనివని కనిగిరి మాజీ ఎమ్మెల్యే టీడీపి ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో టీడీపి ఆధ్వర్యంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి భారత రత్న స్వర్గీయ కర్పూర ఠాగూర్ శత జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు.



టీడీపీ ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ బీహార్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు యెనలేని సేవలు అందించారని తెలిపారు. క్విట్ ఇండియా, స్వాతంత్ర ఉద్యమంలో పోరాటాలు చేసి 26 నెలలు జైలు జీవితం గడిపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వరికూటి నాగరాజు, బిసి సెల్ అధ్యక్షులు చింతలపూడి తిరుపాలు, శివకాశయ్య, బారా ఇమామ్, పట్టణ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, వివిఆర్ మనోహరరావు, నరసయ్య, నారాయణ, రవి, దొరసాని, పార్వతి, తులసి, అక్కమ్మ, శేఖర్, బాలమదార్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. బుధవారం పట్టణంలోని 11వ సచివాలయములో ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిధులు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ,వైస్ చైర్మన్ పులి శాంతి ప్రారంభించ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరమన్నారు. ముఖమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని ప్రజలు సచివాలయాల పరిధిలో వైద్యసేవలు నిర్వహించ్ఛి ఉచితంగా మందులు పంపిణి చేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ వైద్యుల సలహాలతో మందులు వేసుకోవాలని సూచించారు. మునిసిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల ఇంటి ముంగిటికే ఆరోగ్య సేవలు తీసుకు రావడం జగనన్న ముఖ్య ఉదేశ్యమని ఆమె అన్నారు. సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్ల సమన్వయంతో సచివాలయాల పరిధిలో ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష గురించి వివరించి వైద్యసేవలను అందించాలని ఆమె తెలిపారు. అనంతరం ప్రజలకు వైద్య సేవలు నిర్వహించిన వారికి ఉచిత మందులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బసి రెడ్డి పిచ్చి రెడ్డి, గుడ్ హెల్ప్ రమేష్ బాబు, సచివాలయ, హెల్త్ సిబ్బంది, హెల్త్ సెక్రెటరీలు, ఆశా కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆటలలో కూడా యువత రాణించాలి

కారంచేడు, మేజర్ న్యూస్: నేటి తరం యువత విద్యతో పాటు ఆటల పోటీల్లో రాణించి ఉన్నత భవిషత్తుకు చేరుకోవాలని పర్చూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ఆమంచి కృష్ణమోహన్ సూచించారు. ఆడుధాం-ఆంధ్ర పోటీల్లో భాగంగా బుధవారం స్థానిక డాక్టర్ రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు స్టేడియంలో ఆటల పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా ఆమంచి కృష్ణమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమంచి కృష్ణమోహన్ పోటీలను టాచ్ వేసి, ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ నీరికట్లు వాసుబాబు, మండల కన్వీనర్ దండా చౌదరి, జేఏసీ కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్, కారుమూడి సుబ్బారెడ్డి, దగ్గుబాటి రామకృష్ణ, కొల్లా శ్రీహరి, గాదె సురేష్, మల్ల శ్రీనివాసరావు, కంచనపల్లి రమేష్, ధనుంజయ్‌రాజు, శృంగవరపు చిన్న రాఘవయ్య, బాబునాయక్, సుగుణరావు, మోషే నాయక్ తదితర నాయకులున్నారు.

## సాధికారతకు విద్య మూల స్థంభం

చీరాల, మేజర్‌న్యూస్: ఆడపిల్లల సాధికారతకు విద్య మూల స్థంభం అని ఏరియా హాస్పటల్ వైద్యులు షణ్ముఖి మరియు శిరీషలు అన్నారు. బాలికా సాధికారిక దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక పేరాల ఆంధ్ర రత్న బాలికల ఉన్నత పాఠశాలలో ఆడ పిల్లల శ్రేయస్సు, విద్య పట్ల ప్రాముఖ్య అనే అంశాలపై విద్యార్థినీలకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ



సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బి సాల్మన్ రాజు మాట్లాడుతూ చదువులోనే బాలిక ఉన్నతి మార్గం సులభతరమైతుందని సూచించారు. అనంతరం పోటీల్లో విజేతలైన విద్యార్థినీలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్సు కో-ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి, ప్రసన్నకుమారి, సుశీల, వివి విజయలక్ష్మి, తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: భారతదేశంలో అత్యంత ప్రజాదారణ పొందిన సాంప్రదాయ క్రీడల్లో ఖోఖో క్రీడా ముఖ్యమని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడలు బుధవారం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఖోఖో ఆటలు పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించ్చారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడలు క్రీడాకారులకు ఉత్తేజాన్ని ఇస్తుందని అన్నారు. విద్యతోపాటు మహిళలు క్రీడల్లో కూడా ఘనత సాధించడం గర్వకారణం అన్నారు.యువతలోని క్రీడా ప్రతిభను చాటేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి ఆడుడాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖోఖో టీం కోచ్ భవనం కాశీ విశ్వనాథ్ రెడ్డి, పాశం సుశీల, శ్రీదేవి, సావిత్రి, నారాయణ, సచివాలయం సిబ్బంది, క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలను స్వేచ్ఛగా చదువుకోనిద్దాం

చీరాల, మేజర్ న్యూస్: సమాజంలో బాలికలను స్వేచ్ఛగా చదువుకోనిద్ధామని ప్రధానోపాధ్యాయురాలు బి సుభాషిణి సూచించారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక శంకరయ్య మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ లకు పలు రకాల అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సుభాషిణి మాట్లా డుతూ బాలికలకు ఉండే హక్కును



వినియోగించుకునే స్వేచ్ఛను మనమందరం కల్గుజేయాలని అన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన నాసిక మేఘన, మోక్షిత, మాధురి, శ్రావ్య, జాహ్నవి తదితర విద్యార్థినీలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వి నీలిమ, కె శివకుమారి, జి ఉమాదేవి, ఎం రత్న, మాణిక్యం, జడ్ అనురాధ, ఎస్ లక్ష్మి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### - డిపిటిఓ సుధాకర్

కనిగిరి, మేజర్‌న్యూస్: డ్రైవర్‌ల దినోత్సవం, రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ప్రజా రవాణా శాఖ, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి డిపోలో డ్రైవర్లకు డిపో మేనేజర్ బి.శ్రీమన్నారాయణ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రకాశం జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పట్టణ, గ్రామ ప్రజలను, ఉద్యోగుల్ని, విద్యార్థులను, వృద్ధులను, పిల్లలను మొదలగు ప్రయాణికులను సమయానికి ఇంటి గుమ్మం నుండి గమ్యానికి సురక్షితంగా చేరుస్తూ ప్రయాణికుల మన్ననలు పొందుతున్న డ్రైవర్‌ల పాత్ర



అభినందనీయమని అన్నారు. డ్రైవర్ సేవలు వెలకట్టలేమని ప్రమాద రహిత డ్రైవర్లను భద్రత హీరోలుగా అభివర్ణించారు. రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలను అరికట్టాలని అవగాహన కలిగించారు.డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ మాట్లాడటం చేయరాదు. ఆరోగ్యంపై ప్రభావితం చేసే మద్యం లేదా మందులకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రమాదాలను నిరోధించడానికి ట్రాఫిక్ చట్టాలను పాటించాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని తెలిపారు. అనంతరం డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజా రవాణా అధికారి, డిపో అధికారులు, ప్రయాణికులు, విద్యార్థులు డ్రైవరులను గులాబీ పూలతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా శాఖ కార్యాలయం అధికారులు, డిపో అసిస్టెంట్ మేనేజర్లు, ఏడీసీలు, డ్రైవర్లు ఆర్టీసీ సిబ్బంది, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రయాణికులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు కనీస సౌకర్యాలు లేవు

### ప్రాథమిక వైద్య సేవలూ గగనం

### దయనీయ స్థితిలో ఆర్టీసీ బస్ స్టేషన్

### ఫ్లోరోసిస్ సమస్యను తీర్చడంలోనూ జగన్ ప్రభుత్వం విఫలం

### దర్శి నియోజకవర్గం జన సేన నాయకులు గరికపాటి వెంకట్



దర్శి మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలను కల్పించడంలో జగన్ ప్రభుత్వం విఫలమయ్యిందని దర్శి నియోజకవర్గం జన సేన నాయకులు గరికపాటి వెంకట్ ఆరోపించారు. నాలుగున్నరేళ్ళ వైసీపీ పాలనలో నియోజక వర్గంలో అభివృద్ధి సున్నా అని విమర్శించారు. రోడ్లు, తాగునీటి సౌకర్యాల కల్పనలో విఫలమయ్యారని ధ్వజమెత్తారు. ప్రజలకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు కూడా అందడంలేదని ఆయన వాపోయారు. వైద్య రంగంపై కోట్లు ఖర్చు చేశామని చెబుతున్న ప్రభుత్వం కనీసం వైద్యుల పోస్టులను కూడా భర్తీ చేయలేదన్నారు. అలాగే ప్రజలు ఎంతోకాలంగా ఎదుర్కొంటున్న ఫ్లోరోసిస్ సమస్యను తీర్చడంలోనూ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

**ప్రాథమిక వైద్య సేవలూ గగనమే**

50పడకలు కలిగిన దర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాధాన్యత కలిగిన వైద్యుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. జనరల్ మెడిసిన్, చిన్నపిల్లల వైద్య నిపుణులు లేకపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి నిపుణులైన వైద్యుల పోస్టులను భర్తీ చేయాలని గరికపాటి వెంకట్ డిమాండ్ చేశారు.

**దయనీయ స్థితిలో ఆర్టీసీ బస్ స్టేషన్**

అద్దంకి రోడ్డులోని ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో మౌలిక వసతులు మృగ్యమవుతున్నాయన్నారు. తాగు నీటి సౌకర్యం లేక ప్రయాణికులు అల్లాడుతున్నా పాటించుకునే నాధుడే లేకపోవడం గమనార్హం అన్నారు. అలాగే మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయని, బోరు కూడా లేకపోవడంతో నీరు లేక ఇబ్బందులు పడుతున్నా ప్రజా ప్రతినిధులు మాత్రం ఆ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదని ఆరోపించారు. వీటిని వినియోగంలోకి తెచ్చి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలని కోరారు.

## బాలికా హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత

### 'జాతీయ బాలికా దినోత్సవ' ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : బాలికా హక్కుల పరిరక్షణకు మనందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ అన్నారు. 'జాతీయ బాలికా దినోత్సవాన్ని' పురస్కరించుకుని బుధవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం నుంచి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలికా హక్కులపై రూపొందించిన గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ బాలికా హక్కుల గురించి ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. ప్రజలకు వీటిపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఐ.సి.డి.ఎస్., హెల్త్, గ్రామ వార్డు సచివాలయాల ద్వారా అన్ని గ్రామాల్లో బాల్య వివాహాల నివారణ మరియు బాలికా విద్య అవసరం, బాలికల హక్కులపై ప్రజలందరికీ అవగాహన కల్పిస్తున్నామన్నారు. 18 ఏళ్ళు నిండే వరకు ప్రతి ఆడపిల్ల చదువుకునేలా చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో 'బాలికా వికాసం' పేరిట బాలికా విద్య ప్రోత్సాహానికి పలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతేడాది జిల్లాలో పదవ తరగతి ఉత్తీర్ణులైన బాలికల్లో 99.2 శాతం మందిని ఆపై కోర్సులలో చేర్పించామన్నారు. ఈ ఏడాది కూడా ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాల్య వివాహాల నియంత్రణకు కూడా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. గత ఏడాది 200 లకు పైగా బాల్య వివాహాలను అడ్డుకుని తల్లిదండ్రులకి కౌన్సిలింగ్ ఇచ్చి బాలికల చదువు కొనసాగేలా చూసామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యురాలు శ్రీమతి బత్తుల పద్మావతి, ఐ.సి.డి.ఎస్. పీ.డి. మాధురి, మెప్మా పి.డి. రవికుమార్, బాల కమిటీ చైర్ పర్సన్ వి.రామాంజనేయులు, 2.3.5.2. దినేష్ కుమార్, డి.ఎల్.పి.ఓ. ఆర్.పద్మ, సి.డి.పి.ఓ. రాజకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### ఒంగోలు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, టిడిపి మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ సూచించారు. బుధవారం ఎన్టీఆర్ భవన్‌లో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నేతలకు దామచర్ల దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గంలో టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి ఏవిధంగా తీసుకెళ్లాలనే అంశాలపై ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్లాన్నారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఈ సందర్భంగా కోరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, ద్వారాబాకుల శ్రీనివాసుల రెడ్డి, నల్లమోతు బాలగంధదర్, టీవీ శ్రీరామ మూర్తి, కొల్లిపల్లి సురేష్, కే.కుసుమకుమారి, దాచర్ల రమణయ్య, పి.వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సేవ చేసేందుకు గెలిపించండి .. అవినీతి రహిత పాలన అందిస్తా..వేగేశన



కర్లపాలెం, మేజర్ న్యూస్.నియోజకవర్గంలోని ప్రజలందరికీ అవినీతి రహిత పాలన అందించేందుకు నన్ను ఆదరించి గెలిపించాలని తెలుగు దేశం పార్టీ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.బాపట్ల నియోజకవర్గములోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం మీ మాటే - నా బాట, కార్యక్రమం కర్లపాలెం మండలంలోని యజలి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులతో కలసి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధి విధానాలు వివరిస్తూ మహిళలకు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. అనంతరం ఉమ్మడి మానిఫెస్టో లోని సంక్షేమ పథకాలు గురుంచి వివరించారు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వైసిపి ప్రభుత్వంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురౌతున్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలోనే నిరుద్యోగులకు ఎన్నో ఉపాధి అవకాశాల కల్పన కల్పించింది వైసిపి ప్రభుత్వములో దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రాగానే మినీ మేనిఫోస్టో లోని 6 పథకాలు అములు చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు మండల అధ్యక్షులు వై భూపతిరావు, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, నక్కల వెంకటస్వామి ,కట్టా సుజాత, బొడ్డుకురి విజయ, కుమ్మరికుంట దాస్, మద్దాల ముసలయ్య, బుల్లియ్య ,దామర్ల సూర్యప్రకాశ్ రావు, జన సైనికులు మాడసాని బాలాజీ, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ఉద్యోగాలు సాధించిన నలుగురు కానిస్టేబుళ్లు

### ప్రత్యేకంగా అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా పోలీస్ శాఖలోని వివిధ పోలీసు స్టేషన్, స్పెషల్ పార్టీ విభాగంలో కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన ఎస్సై ఉద్యోగాల నియామకంలో ఎస్సై ఉద్యోగాలు సాధించిన నలుగుర్ని బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా శాలువా కప్పి అభినందించారు. మార్కాపురం డిఎస్పీ ఆఫీస్‌లో విధులు నిర్వహిస్తున్న పి. వెంకటేశ్వర రెడ్డి, కొత్తపట్నం పీఎస్ వుమన్ పిసి ఏ.అలేఖ్య, స్పెషల్ పార్టీ పిసి జి.రాజశేఖర్ అనే ముగ్గురు సివిల్ ఎస్సై ఉద్యోగాలకు ఎంపికకాగా, స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ ఎస్‌కె సిరాజ్‌కు ఏపీఎస్పీ ఎస్సై ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు.

## తెదేపా గెలుపుకు కృషి చేయాలి : నూకసాని బాలాజీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో తెదేపా గెలుపుకు కృషి చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ సూచించారు. 2024లో జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయడానికి ఒంగోలులో ఈనెల 31వ తేదీ ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో యాదవ సాధికార కమిటీ ఆధ్వర్యంలో బడుగు బలహీనవర్గాల ఆత్మీయ సదస్సు జరగనుంది. జిల్లాలోని యాదవులు మిగతా బలహీన వర్గాలందరినీ సమన్వయం చేసుకొని, తెలుగుదేశం పార్టీ గెలుపు కొరకు షుమారు 2000 మందితో భారీ సదస్సు నిర్వహించాలని నిర్ణయించుకొని, ఆ సదస్సుకు ముఖ్యఅతిథిగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీని ఆహ్వానించారు. యాదవులు మిగతా బడుగు బలహీన వర్గాలను కలుపుకొని తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయడానికి ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, వారి ఆహ్వానానికి తన సమ్మతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోర బోయిన గంగరాజు, గుమ్మా గంగరాజు, బత్తుల వెంకటేష్, పులిమి వెంకట రమణ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## బాచిన కృష్ణ చైతన్య క్వారీలో దాడుల కలకలం

### గనులను పరిశీలించిన మైనింగ్ బృందం

### టిడిపిలోకి చైతన్య వెళతారని ప్రజల్లో విస్తృత చర్చ



బల్లికురవ, మేజర్‌న్యూస్: బాచిన కృష్ణ చైతన్య క్వారీలో మైనింగ్ అధికారుల దాడులు కలకలం రేపాయి. మండల పరిధిలోని మల్లాయ పాలెం గ్రామం నందు ఆర్నా ఎక్స్‌పోర్ట్స్ గ్రానైట్ క్వారీలో బుధవారం మైనింగ్ అధికారులు సోదాలు నిర్వహించారు. ప్రభుత్వ అనుమతులు అనుసరించి గనులలో మైనింగ్ పర్మిట్ వంటి పర్మిషన్స్ లేకుండా అక్రమంగా దోచుకుంటున్నారని సమాచారంతో ఈ దాడులు నిర్వహించినట్టు తెలుస్తోంది. ముందుగా గ్రానైట్ క్వారీ హద్దులు పరిశీలించారు. అనంతరం బండరాళ్లపై నెంబర్లు వేశారు. ఈ గ్రానైట్ క్వారీ అద్దంకి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జ్లు కృష్ణ చైతన్య దిగా గుర్తించారు. మాజీ ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని స్థానిక ప్రజానీకం చర్చించుకుంటున్నారు.

## చిరస్మరణీయుడు పరిటాల రవి, దాయినేని ధర్మ

### 36వ డివిజన్‌లో ఘనంగా 19వ వర్ధంతి వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: చిరస్మరణీయుడు పరిటాల రవి అని టిడిపి నాయకులు దాయినేని ధర్మ అన్నారు. బుధవారం అంజయ్య రోడ్డు లోని ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద 36 డివిజన్ టిడిపి నాయకులు దాయినేని ధర్మ, నల్లూరి ప్రదీప్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 19వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పరిటాల చిత్రపటానికి టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు మాట్లాడారు. నగర టిడిపి అధ్యక్షులు కటారి నాగేశ్వరరావు, మహిళా అధ్యక్షురాలు రావుల పద్మజ టిడిపి సీనియర్ నాయకులు మాలెంపాటి కృష్ణారావు, నాళ్ల నర్సమ్మ కుసుమకుమారి ఆళ్ల వెంకటరత్నం అనంతమ్మ, టిడిపి యువత అధ్యక్షులు ముత్తన శ్రీనివాసరావు ఎస్సీ సెల్ శశికాంత్ భూషణ్ హగేరాజ్, శ్యాము, కుమార్, 36వ డివిజన్ స్థానికులు పాల్గొని నివాళులర్పించారు.

## ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీలు ప్రారంభం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ స్థాయి ఆడదాం ఆంధ్ర క్రికెట్ పోటీలు ఆదర్శ బిఈడి కళాశాల గ్రౌండ్ నందు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర పంచాయతీ వైస్ చైర్మన్ ఆర్‌డి రామకృష్ణ, గిద్దలూరు,అర్ధవీడు మండల అభివృద్ధి అధికారులు, కౌన్సిలర్ బాలిరెడ్డి,ఆడుదాం ఆంధ్ర ఇన్‌చార్జులు గుర్రం శోభన్ బాబు, స్వర్ణ శ్రీనివాస రెడ్డిలు, నగర పంచాయతీ ప్లానింగ్ ఇంజనీర్ రాజ రెడ్డి,సచివాలయం అడ్మిన్స్ హర్షనవీన్, నారాయణ తదితరులు హాజరయ్యారు. నియోజక వర్గ స్థాయి మొట్ట మొదటి క్రికెట్ మ్యాచ్ లో కంబం, రాచర్ల మధ్య జరుగగా కంభం గెలుపొందింది. మధ్యాన్నం గిద్దలూరు, కోమరోలు మధ్య జరుగగా కొమరోలు వికెట్ నష్ట పోకుండా గెలిచింది.

## వైసీపి ఇంచార్జి దద్దాల స్వాగతంలో ముత్యాల నారాయణరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజక వర్గ వైసీపి ఇంచార్జిగా ఇటీవల వైసీపి అధిష్ఠానం ప్రకటించిన సందర్భంగా బుధ వారం నియోజక వర్గానికి వచ్చిన ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌కు మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామా నికి చెందిన నియోజ కవర్గ వైసీపి నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త ముత్యాల భారతినారాయ ణరెడ్డి (సర్పంచ్) పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలి కారు. ఈ సందర్భంగా డాక్టర్ దద్దాలతో పూజా కార్యక్ర మంలో పాల్గొని అనంతరం జరిగిన కనిగిరి పట్టణంలో జరిగిన ర్యాలీలో పరిచయ సమావేశంలో పాల్గొని ఇం చార్జి దద్దాల నారా యణ యాదవ్‌కు ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ముత్యాల నారాయణరెడ్డి వెంట మండలానికి చెందిన పలువురు నాయకులు ఉన్నారు.

## మాజీ కోఆప్షన్ సభ్యుడు ఇమామ్ హుస్సేన్ జయంతి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలం పాడు గ్రామానికి చెందిన మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ ఇమామ్ హుస్సేన్ జయంతి వేడుకలను బుధవారం సర్పంచ్ ఖాదరబీబుజ్జి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమామ్ హుస్సేన్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కోఆప్షన్ సభ్యుడుగా కోవిలంపాడు గ్రామంలో అనేక అభివృద్ధి సేవాకార్యక్రమాలు నిర్వహించారని ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా మాకుటుం బానికి ఏకగ్రీవంగా సర్పంచ్ పదవిని గ్రామస్థులు ఇచ్చారని తెలిపి గ్రామాభివృద్ధికి నిరంతరం కృషిచేస్తామని బుజ్జి తెలిపారు.కార్యక్రమంలోపలువురుగ్రామస్థులుపాల్గొన్నా రు.

## హరిప్రసాద్ రావుకి హనిమి రెడ్డి నివాళి



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పు మాగులూరు గ్రామం వైస్సా ర్సీపీ నాయకులు దేవినేని కృష్ణ తండ్రి దేవినేని హరి ప్రసాద్‌రావు మృతి చెంద గా బుధవారం ఆయన భౌతిక కాయానికి అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి పానెం చిన్న హనిమి రెడ్డి నివాళులు అర్పిం చారు. అదే విధంగా నివాళులు అర్పించిన వారిలో నియో జకవర్గం స్థాయి నాయకులు, మండల నాయ కులు, వివిధ హోదాలలో ఉన్న వైస్సార్సీపీ నాయకులు ఉన్నారు.

# ఆర్థిక బకాయిల చెల్లింపు కోసం మూడు దశల పోరాటం



ఒంగోలు, మేజర్‌న్యూస్: దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, ఉపాధ్యాయులకు,ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ బిటిఎ దశల వారి పోరాటానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా బుధవరం డివిజన్ స్థాయిలో ఒంగోలు ఆర్డీవో కార్యాలయం ఎదురుగా సాయంత్రం ఐదు గంటలకు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షులు పర్రె వెంకట్రావు మాట్లాడుతూ ఉపాధ్యాయ,ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏపీజి ఎల్ఐ లోన్లు, సరెండర్ లీవ్స్ కోసం రెండు సంవత్సరాల నుండి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు పారాబత్తిన జాలరామయ్య మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ రద్దు చేస్తామని దాని స్థానంలో జిపిఎస్ తీసుకురాటం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఏమాత్రం ఆమోదం కాదని పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెలాఖరుకు రిటైర్డ్ అయ్యే ఉద్యోగులకి రిటైర్డ్ అయిన రోజే అన్ని బెనిఫిట్స్ ఇవ్వాలని ఆయన కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏల్చూరి మాధవరావు, రాష్ట్ర కార్యదర్శి మద్దిరాల శరత్ చంద్ర బాబు, జిల్లా నాయకులు జగన్నాథం ప్రసాద ్రావు, గద్దల యాకోబు, కర్ర దేవ సహాయం, పల్లె కృష్ణమూర్తి, కొండమూరి కొండల రాయుడు, గాలిమోటు భాస్కరరావు, పావళ్ళ రాచ య్య, లేళ్ళపల్లి కృపా జయం, నూక తోటి సుబ్బారావు, రెబ్బవరపు మనోహర్ రావు, బిల్లా వసంతరావు, నన్నేసాని భాస్కర్, అల్లరి విజయ్ కుమార్, పల్లె తిరుపతి స్వామి, కొరివి పెద్దన్న, సుదర్శ కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నా రు. నిరసన అనంతరం ఒంగోలు ఆర్డిఓకి, ఒంగోలు డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.

## ఘనంగా జయహొ బీసీ సదస్సు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు జయహొ బీసీ కార్యక్రమాన్ని స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నాగేశ్వరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు బీసీలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని అన్ని విధాల మోసం చేసిన ఏకైక ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డియేనని విమర్శించారు. తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో బీసీలను అన్ని విధాలుగా ఆదుకుంటే ఈ ప్రభుత్వంలో వైసీపీ ప్రజా ప్రతినిధులు బీసీలపై హత్యలు, దాడులకు తెగబడ్డరని ఆయన తెలిపారు. ఒకవైపు ముఖ్యమంత్రి ఏమో నా బీసీలు అంటూ చిలకా పలుకులు పలుకు తుంటారని, మరోవైపు వారికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకుండా అవమానాల పాలు చేస్తు న్నారని, రాబోయే ఎన్నికలకు ముందు నియోజకవర్గం లోని బీసీల ందరు ఒక్కసారి ఆలోచించుకొని ఓటు వేయాలని ఆయన చెప్పారు. మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారానికి వస్తేనే బీసీలకు అన్ని రంగాల్లో తగిన ప్రాధాన్యత దక్కుతు ందని, బీసీలందరు ఐక్యంగా ఈసారి తన గెలుపుకు సహకరి ంచాలని నాగేశ్వరావు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## యుఇసిడబ్ల్యుయు '2'వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక సీఐటీయూ ఆఫీస్ ఒంగోలు నందు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ '2'వ రాష్ట్ర మహాసభలు ఈ నెల28 తేది నెల్లూరులో జరుగుతున్నాయి. దీనికి సంబందించిన గోడపత్రికను బుధవరాం ఆవిష్కరణ చేశారు. ఈ మహాసభకి రాష్ట్ర నలుమూలల నుండి, విద్యుత్ సంస్థలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు పెద్దఎత్తున పాల్గొంటున్నారు. ప్రకాశం జిలా ్లనుండి కూడ విద్యుత్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదము చేయాలని స్థానిక నాయకులు, కార్మికులకు విజ్ఞప్తి శేశారు. కొత్త నాయకత్వము ఎంపిక జరుగుతుంది. కార్మికుల దీర్ఘకాళిక సమస్యలపై మరింత సమరశీల పోరాటంకు ఈ మహాసభ నిర్ణయాలు చేస్తున్నదని తెలియచేస్తున్నామన్నారు. జిల్లాలోని యుఇసిడబ్ల్యుయు సభ్యులుగా ఉన్న విద్యుత్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు అందరూ పాల్గొనాలని ఈ సందర్భంగా కోరారు. ఈ గోడ పత్రికా ఆవిష్కరణలో యుఇసిడబ్ల్యుయు గౌరవాద్యక్షలు కొండారెడ్డి, గోపాల్, హైగ్రీవారావు, ప్రసాద్, మహేష్, సుబ్బారావు, రాగయ్య, యుఇఇయు ఒంగోలు రీజియన్ అధ్యక్షలు పాల్గొన్నారు.

## దామచర్లను గెలిపించుకుంటాం



ఒంగోలు, మేజర్‌న్యూస్: 'నారీ కోసం - నాగ సత్యలతమ్మ' కార్యక్రమాన్ని బుధవారం ఒంగోలు నగరంలోని 3వ డివిజన్ బలరాం కాలనీ 1వ లైన్‌లో నిర్వహించారు. డ్వాక్రా మహిళలుతో కలిసి స్థానిక సమస్యలుపై మాట్లాడారు. జనార్ధన్ హయాంలో బలరాం కాలనీలో అభివృద్ధి పథంలో నడిస్తే నేడు ప్రస్తుత ప్రభుత్వ పాలనలో నాయకులు ఈ కాలనీ వైపు కనీసం కన్నెత్తి చుసిన పాపాన పోలేదు. చిన్న వర్షం కురిసిన రోడ్లు చిన్నపాటి చెరువులని తలపిస్తున్నాయి అని స్థానిక ప్రజలు తెలిపారు. అందరూ కలిసి కష్టపడి పనిచేసి నారా చంద్రబాబు నాయుడుని బలరాం కాలనీ ప్రజల ప్రజా బంధు దామచర్ల జనార్ధన్‌ని గెలిపించుకోవాలని, అలానే జనార్ధన్ ఆధ్వర్యంలో ఒంగోలు నగరంని మరింత అభివృద్ధి బాటలో నిలపాలని నిర్ణయించుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక 3వ డివిజన్ తెలుగుదేశం పార్టీ మహిళలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## గుండ్లకమ్మకు సాగర్ నీటిని విడుదల చేయాలి

**- కలెక్టర్‌ను కోరిన ఏపీ రైతు సంఘం నాయకులు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: కందులు ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టుకు రెండు టీఎంసీల సాగర్ జలాలను విడుదల చేసి ఒంగోలు పట్టణ ప్రజల దాహార్తిని, లక్ష ఎకరాలకు పైగా పంటలకు సాగునీటిని అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. వీరారెడ్డి కలెక్టర్‌ను కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను ఏపీ రైతు సంఘం బృందం కలిసింది. ఈ సందర్భంగా కె. వీరారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలో ఒంగోలు నగరం తో పాటు 45 గ్రామాల ప్రజలకు తాగునీరు అవసరాలు, లక్షకు పైగా ఎకరాలలో వేసిన పంటలు కాపాడుకు నేందుకు, ఆగుతడులకు నీటిని అందించేందుకు నాగార్జున సాగర్ జలాల నుండి రెండు టీఎంసీల నీటిని ప్రాజెక్టు లో నింపాలని కోరారు. గుండమ్మ ప్రాజెక్టు లోని రెండు,మూడు నెంబర్ గేట్లు కొట్టుకుపోయిన కారణంగా, మిగతా గేట్లు కూడా రిపేర్లు కారణంగా గతంలో కురిసిన వర్షాలతో వచ్చిన నీరు దాదాపు రెండు టీఎంసీలకు పైగా నీరు సముద్రంలో పోయాయన్నారు. ఆ నీరు సముద్రం పాలు కాకుండా ఉంటే తాగునీరు,సాగునీరు సమస్య నేడు వచ్చేది కాదన్నారు. అధికారులు వెంటనే స్పందించి సాగర్ జలాలతో గుణకం ప్రాజెక్టును నింపాలని, కాలువలలో పేరుకుపోయిన పూడిక, జంగిల్ క్లియరెన్స్ చేసి, కాలువల చివరి భూమి వరకు నీరు అందేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమాన్ రెడ్డి, నాయకులు ఆర్. లక్ష్మి, డి. అరుణ, డి. సుబ్బరత్నం, తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మి ఫౌండేషన్ ఉచిత మెగా వైద్య శిబిరం

మార్టూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 26 గణతంత్ర దినోత్సవం, పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు జన్మది నోత్సవ సందర్భంగా కొమ్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొమ్మినేని సూపర్ స్పెషాలి టీ వారి సౌజన్యంతో స్టేట్ బ్యాంక్ వెనుక శ్రీ వాసవి కళ్యాణ మండపంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కొమ్మి ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు కొమ్మి మహేష్ పేర్కొన్నారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపు నందు గుండె జబ్బు లు, యాంజియోగ్రామ్, యాంజియో ప్లాస్టి, స్టంట్, కిడ్నీస్, డయాలసిస్, మూత్ర సమస్యలు, కీళ్లు, ఎముకల ఆపరే షన్లు, జనరల్ ఆపరేషన్లు, దంతములు, థైరాయిడ్ సంబంధిత రక్త పరీక్షలు ఉచితంగా చేసి అవసరమైన మందులు ఉచితంగా ఇవ్వబడతాయని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్లకు అవసరమైన వారికి ఉచితంగా తగు ఏర్పాటు చేయబ డతాయని పేర్కొన్నారు. ఈ క్యాంపుకు వచ్చే పేషెంట్లు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులు తప్పనిసరిగా తీసుకురావాలని కోరారు. పేషెంట్లకు భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్న ట్లు ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు.